



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 24 | సంచిక : 66 | ది.8-5-2025 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ఓఎంసీ కేసులో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీంలో చుక్కెదురు



**న్యూఢిల్లీ,మే 7 (వార్తాప్రభ) :** ఓఎంసీ కేసులో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. హైకోర్టు తీర్పును సర్వోన్నత న్యాయస్థానం పూర్తిగా పక్కన పెట్టింది. 3 నెలల్లో మరోసారి విచారణ జరపాలని ఆదేశించింది. హైకోర్టు తీర్పుతో సంబంధం లేకుండా మరోసారి విచారణ చేపట్టాలని స్పష్టం చేసింది. 2022లో హైకోర్టు శ్రీలక్ష్మిని ఈ కేసు నుంచి డిశ్చార్జ్ చేసిన విషయం తెలిసిందే. ఆ డిశ్చార్జ్ పిటిషన్‌పై హైకోర్టు నిర్ణయాన్ని తాజాగా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

# ఆపరేషన్ సిందూర్

## ఎవరీ సోఫియా, వ్యోమికా..?




**న్యూఢిల్లీ,మే 7 (వార్తాప్రభ) :** భారత్ ప్రతిష్మాత్మకంగా తీసుకున్న 'ఆపరేషన్ సిందూర్' గురించి జరిగిన మీడియా సమావేశంలో ఇద్దరు మహిళా అధికారులు అందరి దృష్టిని ఆకర్షించారు. పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. పాక్, పీఓకేలోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై విజయవంతంగా దాడులు నిర్వహించింది. ఈ మెరుపు దాడులకు సంబంధించిన వివరాలను కేంద్ర రక్షణ, విదేశాంగ శాఖ బ్రీఫింగ్ ఇచ్చింది. భద్రతా బలగాలకు చెందిన ఇద్దరు మహిళలు దాడుల వివరాలు వెల్లడించడం అందరి దృష్టినీ ఆకర్షించింది. ఇంత క్లిష్టమైన ఆపరేషన్ గురించి దేశ ప్రజలకు వెల్లడించిన వారిద్దరే.. కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్

**ఎవరీ కర్నల్ సోఫియా ఖురేషి..?** గుజరాత్‌కు చెందిన సోఫియా బయోకెమిస్ట్రీలో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఆమెకు పీస్ కీపర్‌గా అపార అనుభవం ఉంది. ఐరాసకు చెందిన పీస్ మిషన్‌లో భాగంగా 2006లో కాంగోలో విధులు నిర్వర్తించారు. 2016లో పుణెలో జరిగిన 'ఎక్సర్‌సైజ్ 18' పేరిట భారత ఆర్మీకి చెందిన బృందానికి నాయకత్వం వహించి చరిత్ర సృష్టించారు. అది మల్టీ నేషనల్ మిలిటరీ ఎక్సర్‌సైజ్. దానిలో 18 దేశాలు పాల్గొన్నాయి. అన్ని దేశాలు ఉన్నప్పటికీ.. ఒక్క భారత్ బృందానికి మాత్రమే మహిళ నాయకత్వం వహించడం గమనార్హం. అప్పుడు బలగాలు శాంతి పరిరక్షక కార్యకలాపాలు, మందుపాతర తొలగింపుపై దృష్టిసారించాయి. 1990ల్లో సోఫియా సైన్యంలో చేరారు. ఆర్మీ సిగ్నల్ కార్ప్స్‌కు చెందిన సీజన్డ్ ఆఫీసర్. మూడు దశాబ్దాల ప్రయాణంలో ఆమె రాజీలేని వైఖరి ప్రదర్శించారు. తొలి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ బిపిన్ రావత్ ఆమె పనితీరును ప్రశంసించారు కూడా.

**వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్..** చిన్నప్పుడే పైలట్ కావాలని కలలు కన్నారు వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్. చదువుకునే రోజుల్లో ఎన్‌సీసీలో చేరారు. ఇంజినీరింగ్ విద్యను పూర్తిచేసిన ఆమె.. తన కలకు తగ్గట్టుగా భారత వైమానిక దళంలోని హెలికాప్టర్ పైలట్‌గా వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. డిసెంబర్ 18, 2019న ఫ్లయింగ్ బ్రాంచ్‌లో శాశ్వత కమిషన్ హోదా పొందారు. తన కుటుంబం నుంచి భారత భద్రతా బలగాల్లో చేరిన తొలి వ్యక్తి ఆమే కావడం విశేషం. జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలోని ఎత్తైన ప్రాంతాలతో పాటు అత్యంత సవాలుతో కూడిన ప్రాంతాల్లో చేతక్, చీతా హెలికాప్టర్లను నడిపారు. పలు రెస్క్యూ ఆపరేషన్లలో పాలుపంచుకొన్నారు. ఈ రోజు జరిగిన మిలిటరీ బ్రీఫింగ్‌లో కేంద్రం అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్లు కనిపిస్తోంది. దాడి ఎంతా పక్కాగా చేసిందో ఈ బ్రీఫింగ్ విషయంలోనూ అంతే పక్కాగా వ్యవహరించింది. ఇందులో పాల్గొన్న భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి.. కశ్మీరీ పండిట్. ఈ ఆపరేషన్‌ను వ్యూహాత్మక విజయంగా చూడటమే కాకుండా కలిసికట్టుగా చేసిన కృషిగా కేంద్రం చూపాలనుకున్నట్లు వెల్లడవుతోంది. మహిళలు నాయకత్వం వహిస్తారు.. ప్రతీకారం తీర్చుకుంటారని వెల్లడి చేయాలనుకుందని తెలుస్తోంది. పలువురు పర్యాటకులను వారి భార్యల ముందు చంపినదానికి కౌంటర్‌గా ఈ ఇద్దరు మహిళలను ముందు వరుసలో నిలబెట్టారని పలువురు అభివర్ణిస్తున్నారు.""జై భారత్""

# ముఖ్యమంత్రి చైర్మన్‌గా పీ4 ఫౌండేషన్

- పాపులేషన్ మేనేజ్మెంట్‌పై త్వరలో ప్రత్యేక పాలసీ
- ప్లానింగ్, స్వర్ణాంధ్ర విజన్, జీఎస్డీపీపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- ఆపరేషన్ సిందూర్‌పై సమావేశంలో చర్చ... భారత సైన్యం చర్యకు అభినందనలు
- ప్రధాని మోదీ విదేశాంగ విధానం అద్భుతం అని వ్యాఖ్యానించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి,మే 7 (వార్తాప్రభ) :** ప్రభుత్వ సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కెపాసిటీ బిల్డింగ్‌పై దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గ్రామస్థాయి ఉద్యోగి నుంచి సెక్రటరీ వరకు ప్రతి ఒక్కరికీ కెపాసిటీ బల్డింగ్ కోసం శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో శిక్షణతో సామర్థ్యం పెంచడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని సీఎం స్పష్టం చేశారు. సచివాలయంలో ప్లానింగ్, స్వర్ణాంధ్ర విజన్, జీఎస్డీపీపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... వ్యవసాయ శాఖ అధికారి నుంచి సెక్రటరీ వరకు... కానిస్టేబుల్ నుంచి డీజీపీ వరకు కెపాసిటీ బిల్డింగ్ జరగాలి అన్నారు. 'నేను కూడా నిత్యం కెపాసిటీ బిల్డింగ్‌పై దృష్టిపెడతా...కొత్త విషయాలు నేర్చుకుంటా...టెక్నాలజీ గురించి తెలుసుకుంటా...సాంకేతిక ద్వారా పాలనలో ఎటువంటి మార్పులు తేవచ్చు అనేది తెలుసుకుంటా. ప్రతి ఉద్యోగి శిక్షణ పొందడం ద్వారా నైపుణ్యాలను పొందవచ్చు. ఇది పాలనలో ఫలితాలకు ఎంతో ఉపయోపడుతుంది. సేవల్లో నాణ్యత పెరుగుతుంది' అని సిఎం అన్నారు.

**వచ్చే నెల కల్లా నియోజకవర్గాల విజన్ ప్లాన్ :** స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యం చేరుకోవడం కోసం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం కాగా... నియోజకవర్గాల వారీగా విజన్ ప్లాన్ వచ్చే నెల నాటికి రూపొందించనున్నారు. అలాగే థీమాటిక్ రిపోర్ట్స్ జూన్‌కు, సెక్టోరల్ రోడ్ మ్యాప్ సెప్టెంబర్ నాటికి రూపొందుతాయని అధికారులు వివరించారు. కీలక పాలసీలైన జీరో పావర్టీ పీ4, పాపులేషన్ మేనేజ్మెంట్ అంశాలను విజన్‌లో పొందుపరుస్తారు. ప్రతి జిల్లాలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాపులు మే 9తో పూర్తికానున్నాయి. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు నెలకొల్పేందుకు 143 నియోజకవర్గాల్లో స్థలాలు గుర్తించారు. జీరోపావర్టీ పీ4 కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు రాష్ట్రంలో 15,315 బంగారు కుటుంబాలను 1,118 మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. పీ4 కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి ముఖ్యమంత్రి చైర్మన్‌గా 25 మందితో కూడిన జనరల్ బాడీ... దీనికి అనుబంధంగా ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఎంపవర్డ్ టీమ్స్‌తో స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ ఏర్పాటు చేస్తున్నారు.

**జనాభా సమతుల్యత లక్ష్యం :** మరోవైపు జనాభా నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ తీసుకురానుంది. జనాభా సమతుల్యత అనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ విధానాన్ని తీసుకువస్తోంది. జనాభా పెరుగుదలను ప్రోత్సహించేందుకు ఇప్పటికే ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుంది. మహిళా ఉద్యోగులకు ఇద్దరు పిల్లల వరకు ఇచ్చే ప్రసూతి సెలవుల పరిమితిని ఎత్తివేసింది. అలాగే ఇద్దరి కన్నా ఎక్కువ మంది పిల్లలున్నా స్థానిక సంస్థల్లో పోటీకి అర్హులుగా మినహాయింపు ఇచ్చింది. జనాభా పెరుగుదలకు ఉన్న అవకాశాలు, అడ్డంకులపై ప్రత్యేకంగా - 8లో

# భారత సాయుధ దళాలకు నా సెల్యూట్ : ఏపీ సీఎం చంద్రబాబు



**అమరావతి, మే 7 (వార్తాప్రభ) :** మన దేశం తనను తాను రక్షించుకుంటుందని సైన్యం నిరూపించిందన్న చంద్రబాబు మోదీ నిర్ణయాత్మక నాయకత్వంపై ప్రశంసలు దేశం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉందన్న ఏపీ సీఎం పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలపై విజయవంతంగా దాడులు చేసినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారత సాయుధ దళాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పహల్గామ్ ఉగ్రదాడికి వేగంగా ప్రతీకారం తీర్చుకున్న భారత సాయుధ దళాల యోధులకు నేను గర్వంగా సెల్యూట్ చేస్తున్నాను. వారి అసమాన ధైర్యం, కచ్చితత్వంతో, ఉక్కు సంకల్పంతో మన దేశం తనను తాను రక్షించుకుంటుందని వారు మళ్లీ నిరూపించారు" అని చంద్రబాబు పేర్కొన్నారు. పాకిస్థాన్, పీవోకేలో దాడుల తర్వాత భారత సాయుధ దళాలను ప్రశంసించిన మొదటి రాజకీయ నాయకులలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకరు. సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో దేశభక్తితో కూడిన 'జై హింద్!' అంటూ తన మద్దతు ప్రకటించారు. సాయుధ దళాల విజయాన్ని గుర్తించిన తొలి స్వరాలలో ఇది ఒకటి. తరువాతి పోస్ట్‌లో సాయుధ దళాల అసాధారణ ధైర్యాన్ని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిర్ణయాత్మక నాయకత్వాన్ని చంద్రబాబు ప్రశంసించారు. కేంద్ర ప్రభుత్వ చర్యలకు పూర్తి మద్దతును వ్యక్తం చేస్తూ, మోదీ నిర్ణయాత్మక నాయకత్వాన్ని ప్రశంసిస్తూ "ఈ రోజు, గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రపంచం మన బలం, దృఢ సంకల్పాన్ని చూసింది. మన దేశం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉంది. మన సాయుధ దళాలకు మద్దతు ఇస్తుంది" అని ప్రకటించారు.

**భారత సరిహద్దులో ఆపరేషన్ సిందూర్.. స్పందించిన పవన్..** ధైర్యం లేని చోట ధర్మం కోల్పోతారని, స్వార్థం రాజ్యమేలుతుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. భారత సరిహద్దులో ఉగ్రవాదుల ఏరివేతకు సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పై ఆయన స్పందించారు. "దశాబ్దాల సహనం... సహనం. చాలా సేపు నిశ్శబ్దాన్ని భరించిన తర్వాత, "ఆపరేషన్ సిందూర్" ద్వారా భారతదేశం మొత్తాన్ని మళ్ళీ శౌర్య స్ఫూర్తితో నింపిన త్రివిధ సైన్యాల ధైర్య నాయకత్వానికి, వారికి అండగా నిలిచిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి. హృదయపూర్వక ధన్యవాదాలు. మేము ఎల్లప్పుడూ మీతోనే ఉంటాం. జై హింద్". అంటూ పవన్ కల్యాణ్ హిందీలో ట్వీట్ చేశారు.



# ఉగ్రవాదాన్ని అంత మోదించడమే భారత లక్ష్యం

**భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ దేశానికి గర్వకారణం**

**తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్**



**తొర్రూర్ మే 7 (వార్తా ప్రభ)**సీమాంతరఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని, భారత్ చేపట్టిన ఆపరేషన్స్ సింధూర్ దేశానికే గర్వకారణమనితెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్(టీజెఏ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ అన్నారు. పాకిస్తాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాదాన్ని రూపుమాపే విధంగా లష్కర్ ఏ తోయిబా ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుని భారత సైనికులు చేపట్టిన ఆపరేషన్స్ సింధూర్ ను ఆయన సంపూర్ణంగా అభినందించారు. భారత బలగాల త్యాగాన్ని ప్రశంసించారు. ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన సైనికులకు సెల్యూట్ చేస్తున్నామని తెలిపారు. ముష్కరుల చర్యలకు ఇది తగిన గుణపాఠం అని ఇంతటితో ఆగిపోకుండా భారత్, మరెన్నో ఆపరేషన్, పాకిస్తాన్ ఉగ్రవాదులపై నిర్వహించి, ఉగ్రవాద ప్రేరేపిత పాకిస్తాన్ కు గుణపాఠం నేర్పించాలని అన్నారు. దేశ ప్రజలు ఇంకా ప్రపంచంలోని అనేక మెజార్టీ దేశాలు భారత్ నిర్ణయం వెంట మద్దతుగా నిలిచాయని ఆపరేషన్ సింధూర్ పరిపూర్ణంగా విజయం సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. యుద్ధం అనివార్యమైనప్పుడు కచ్చితంగ భారత్ యుద్ధ నీతితోనే పాకిస్తాన్ దేశానికి సమాధానం చెబుతుందని తెలిపారు.

# త్రిశక్తి రూపిణీ "వాసవి కన్యకా పరమేశ్వరి" అమ్మవారు

**: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ మే 7 (వార్తాప్రభ) :** వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి పురస్కరించుకొని బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... త్రిశక్తి స్వరూపిణీ అయిన శ్రీ వాసవీ కన్యాకా పరమేశ్వరీ జననం ధర్మం, అహింస, సత్యం, స్త్రీ గౌరవానికి ప్రతీక, అమ్మవారి కృపా కటాక్షలతో ప్రజలంతా సంతోషంగా, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు బల్ రామ్ రెడ్డి, గుబ్బాల లక్ష్మీనారాయణ, దుర్గ రావు, శ్రీనివాస్ రాజు, దుబాయ్ శ్రీను, శేషు, శేషాచారి, వెంకటాద్రి నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షురాలు లక్ష్మీ, బిఆర్ఎస్ జీడిమెట్ల డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న అన్ని ఎన్నికలలో బా.రా. స. దే విజయం.

- పార్టీ కార్యక్రమాలను రవీంద్ర యాదవ్ నిర్వహిస్తున్న తీరు అద్భుతం
- మాజీ మంత్రి హరీష్ రావు



**శేరిలింగంపల్లి,మే 7 (వార్తాప్రభ):**ఉద్యమ స్ఫూర్తితో శేరిలింగంపల్లిలో పార్టీ కోసం ముందుండి పోరాడాలని బా.రా.స. నేత రవీందర్ యాదవ్ కు మాజీ మంత్రి,భారాస సీనియర్ నేత హరీష్ రావు సూచించారు.పార్టీలో మంచి భవిష్యత్ ఉంటుందని,త్వరలో జరిగే పదవుల పంపకాల్లో అవకాశం దక్కనుందని వెల్లడించారు.హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసంలో ఆయనను రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సమావేశంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సైతం పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యేతో జరిగిన వివాదం నాటి సంఘటనలను గుర్తు చేసుకున్నారు.రవీందర్ యాదవ్ ముందుండి పోరాడారని హరీష్ రావుకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వివరించారు.స్థానికంగా మంచి పేరున్న యువనేతగా రవీందర్ యాదవ్ ఎదుగుతున్నారని కొనియాడారు. అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ శేరిలింగంపల్లిలో భారాస పార్టీనే రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తుందన్నారు.శేరిలింగంపల్లిలోని ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని,మరోసారి అలాంటి పొరపాట్లు జరగవని వెల్లడించారు.ప్రజా సమస్యలపై పోరాడాలని రవీందర్ యాదవ్ కు సూచించారు.త్వరలోనే గుడ్ న్యూస్ ఉంటుందని చెప్పారు. పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్న తీరు అద్భుతమని ప్రశంసలు కురిపించారు.ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. పార్టీ కార్యక్రమాలను మరింత ప్రజల్లోకి తీసుకువెళ్లనున్నట్లుగా తెలిపారు. పార్టీ గెలుపు కోసం నిరంతరం శ్రమిస్తామని స్పష్టం చేశారు.ఎంత మంది పార్టీలు మారినా రానున్న అన్ని ఎన్నికల్లో భారాస గెలుపును ఎవరూ ఆపలేరని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన సంతోషంతో పని చేస్తామని వెల్లడించారు.

# ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలి

- ఆపరేషన్ సింధూర్ గర్వకారణం
- ముచ్చర్ల ఆంజనేయులు యాదవ్



**హైదరాబాద్, మే 7:(వార్తాప్రభ ప్రతినిధి)**ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని, భారత్ చేపట్టిన ఆపరేషన్స్ సింధూర్ దేశానికే గర్వకారణమని ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం మాజీ ధర్మకర్త ముచ్చర్ల ఆంజనేయులు యాదవ్ తెలిపారు. ఉగ్రవాదాన్ని రూపుమాపే విధంగా లష్కర్ ఏ తోయిబా ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుని భారత సైనికులు చేపట్టిన ఆపరేషన్స్ సింధూర్ ను ఆయన సంపూర్ణంగా అభినందించారు. భారత బలగాల త్యాగాన్ని ప్రశంసించారు. ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన సైనికులకు సెల్యూట్ చేస్తున్నామని తెలిపారు. ముష్కరుల చర్యలకు ఇది తగిన గుణపాఠం అని ఇంకా చాలా గుణపాఠాలు ఉగ్రవాద ప్రేరేపిత పాకిస్తాన్ కు నేర్పించాలని అన్నారు. దేశ ప్రజలు ఇంకా ప్రపంచంలోని అనేక మెజార్టీ దేశాలు భారత్ నిర్ణయం వెంట మద్దతుగా నిలిచాయని ఆపరేషన్ సింధూర్ పరిపూర్ణంగా విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. యుద్ధం అనివార్యమైనప్పుడు కచ్చితంగ భారత్ యుద్ధ నీతితోనే పాకిస్తాన్ దేశానికి సమాధానం చెబుతుందని తెలిపారు.

# అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా ఆదేశాలు ఇవ్వండి

***జోన్ డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రశాంతి కి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి శుభాకాంక్షలు***



**శేరిలింగంపల్లి,మే 7 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి జోన్ డిప్యూటీ కమీషనర్ గా నియమితులైన శుభ సందర్భంగా ప్రశాంతి ని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై డిప్యూటీ కమిషనర్ తో చర్చించడం జరిగింది.పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని,అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని అని కోరారు.అదేవిధంగా చెరువుల సుందరికరణ,పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని,రోడ్ల మరమ్మతులు చేపట్టాలని,అభివృద్ధి విషయంలో అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కోరారు.

# యాదవులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలి

***తెలంగాణ యాదవ విద్యావంతుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు- చలకాని వెంకట్ యాదవ్***






**భద్రాచలం, మే 7:(వార్తాప్రభ ప్రతినిధి)** భద్రాచలం పట్టణంలోని రామాలయం రోడ్డులో శ్రీకృష్ణ మందిరంలో జరిగిన యాదవ సంఘం రాజకీయ అవగాహన తరగతుల్లో తెలంగాణ యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ యాదవులు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని, అన్ని రంగాలలో యాదవులు ముందు ఉండాలన్నారు, నిరుపేద యాదవ విద్యార్థుల చదువు కోసం కూడా సంఘం ఆధ్వర్యంలో ఆర్థికంగా సహాయం చేయాలన్నారు , "ఓట్లు మావి సీట్లు మీవా"అనే నినాదంతో మన జనాభా ప్రకారం మనకు వాటా వచ్చేలా డిమాండ్ చేయాలన్నారు, విద్యావంతల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగ సీతారాములు యాదవ్ మాట్లాడుతూ యాదవ్ జాతి మొత్తం కూడా ఐక్యంగా ఉండాలని సమాజంలో మంచి గుర్తింపు పొందాలని, యాదవుల కోసం తాను కూడా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ అధ్యక్షులు జెట్టి రామకృష్ణ యాదవ్, గోసుల శ్రీనివాస్ యాదవ్, నక్క సాయిరాం యాదవ్, కుమ్మరి కుంట సాంబశివరావు యాదవ్, శ్రీరామ్ యాదవ్, మేకల మల్లీ బాబు యాదవ్, భద్రాచలం పట్టణం మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి యాదవ విద్యావంతులు హాజరయ్యారు.

# భారత రాజ్యాంగం ఆవశ్యకత పై వర్క్ షాప్ విజయవంతం

- రాజ్యాంగ ఫలాలు అందరికీ అందడం లేదు
- రాజ్యాంగం అమలు పూర్తి స్థాయిలో లేనందువలనే కుల మత విద్వేషాలు
- స్వతంత్ర భారతంలో అధికారంలో ఉన్న ఏ ఒక్క పార్టీ రాజ్యాంగాన్ని అమలు పరచడంలేదు
- ప్రతి పార్టీ రాజ్యాంగ సవరణలు మీద దృష్టి తప్ప అమలు చేయడంలేదు...
- .ఆవేదన వ్యక్త పరిచిన కవులు,కళాకారులు రాజ్యాంగం ఆవశ్యకత వంటి గొప్ప కార్యక్రమం చేపట్టిన దరువు అంజన్న కు వక్తల అభినందనలు






**కుత్బుల్లాపూర్ మే 7 (వార్తాప్రభ) :** తెలంగాణా భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో,తెలంగాణ కలాల గళాల వేదిక చైర్మన్ దరువు అంజన్న ఆధ్వర్యంలో ,చిత్తారమ్మ ఫంక్షన్ హాల్ లో ,భారత రాజ్యాంగము ఆవశ్యకత పై వర్క్ షాప్ నిర్వహించారు, ఈ కార్యక్రమానికి తెలంగాణ జిల్లాల కవులు ,కళాకారులు, రచయితలు,పాత్రికేయులు ,పెద్ద ఎత్తున పాల్గొన్నారు,అనంతరం వక్తలు మాట్లాడుతూ, రాజ్యాంగం ఆవశ్యకత అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహిస్తున్న కవి, గాయకులు దరువు అంజన్న ను అభినందిస్తూ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత ప్రజల అభ్యున్నతికై రచించిన రాజ్యాంగం వల్ల భావ ప్రకటన స్వేచ్ఛ మనకు లభించిందని,కానీ ప్రస్తుతం దేశంలో పూర్తి స్థాయిలో రాజ్యాంగం అమలు జరగడం లేదు అని,రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలు,జరిగితే,సమానత్వం ,సౌభ్రాతృత్వంతో కలిసి మెలిసి ఉండేవారని, కులాలు ,మతాలు అంటూ విద్వేషాలతో జీవిస్తున్నారని, ఇన్నేళ్ల స్వతంత్ర భారతంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ రాజ్యాంగం అమలుకు పూర్తి స్థాయిలో కృషి చేయడం లేదని తెలిపారు, ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు, పాశం యాదగిరి,బత్తుల సిద్దేశ్వర్ పటేల్,ఆస్కాని మారుతి సాగర్, సుప్రజ హాస్పిటల్ డైరెక్టర్ విజయ్, వి సి కె రాష్ట్ర అధ్యక్షులు జిలకర శ్రీనివాస్, సొంటి రెడ్డి పున్నా రెడ్డి,గడ్డమీది బాల్ రాజ్, ఉమా మహేష్, తెలంగాణ శ్యాం, జర్నలిస్ట్ సుగ్రీవుడు, చిరుమర్తి రాజు, బైరాగి మోహన్ రాచకొండ రమేష్, విశ్వనాధుల పుష్పగిరి, మల్లేష్,అంజి బాబు, జర్నలిస్ట్ భాస్కర్, జర్నలిస్ట్ సాయి,యాసాల బాలరాజ్ సాయిరాజ్, ప్రసన్న అక్క,అరుణ బంగారు, అనురాధ గౌడ్, పద్మజ రెడ్డి, అరుణ ఉపద్రాష్ట, కవులు ,కళాకారులు ,పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాకారులు రాజ్యాంగంపై రాజ్యాంగ విలువలపై పాడిన పాటలు సభికులను ఆలోచింపజేశాయి.

# పెంబర్తిలో ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాదనోత్సవం



**జనగామ మే, 7 (వార్తాప్రభ) :** కాలజ్ఞాన సృష్టికర్త శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 332వ ఆరాదనోత్సవం పెంబర్తిలోని శ్రీ ఏకాంబరేశ్వర మహమ్మాయి దేవాలయంలో బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు.గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి వారి విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకించి భక్తి కీర్తనలతో ఘనంగా ఆరాదించారు. బ్రహ్మం గారి జీవిత విశిష్టతను ఆలయ పూజారి ముత్తోజు శ్రీనివాసాచారి ప్రవచిస్తూ స్వామి వారి దార్శనికతను, కాలజ్ఞాన విశిష్టతను కీర్తించారు.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హైదరాబాద్

# పిల్లలకు ఆటపాటలతో కూడిన ఆహ్లాదకరమైన విద్యా విధానాన్ని అందించండి

**- బిజెపి ఇంచార్జ్ ఎం రవి కుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి,మే 7 (వార్తాప్రభ):**హఫీజ్ పేట్ డివిజన్ లోని వినాయక్ నగర్ రోడ్ లో హలో స్కూల్ కరస్పాండెంట్ ప్రసూన-బుచ్చయ్య గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి నేత ఎం. రవి కుమార్ యాదవ్ హాజరై ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీచర్స్ బృందం అత్యంత అనుభవిజ్ఞులై ఉండి పిల్లల పట్ల అంకితభావం కలిగిన వారై ఉండాలన్నారు. వారు కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా,పిల్లలతో స్నేహంగా ఉంటూ,వారి సందేహాలను తీరుస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ ,ఆటపాటలతో కూడిన ఆహ్లాదకరమైన బోధనా అందించినట్లయితే,పిల్లలు నేర్చుకోవడం ఒక భారంగా కాకుండా ఒక ఆనందంగా పాఠాలు నేర్చుకుంటారని తెలుపుతూ స్కూల్ యాజమాన్యానికి ఫీజుల నియంత్రణ పద్ధతి పాటిస్తూ తల్లిదండ్రులపై భారం మోపకుండా ఒక నిర్దిష్టమైన ఫీజులను వసూలు చేయాలని రవి కుమార్ యాదవ్ కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కేశవ వీరమల్లు,సీనియర్ నాయకులు మహేష్ యాదవ్,అధ్యక్షులు జితేందర్,లక్ష్మణ్,గణేష్, మహేందర్,నరేందర్ పాల్గొన్నారు.

# అపురూప కాలనీలో మన్యం దొర "అల్లూరి వర్ధంతి వేడుకలు"...

**ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ మే 7 (వార్తాప్రభ) :** సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీ చౌరస్తాలో నిర్వహించిన మన్యం దొర అల్లూరి వర్ధంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ధైర్యం, త్యాగం, దేశభక్తి, స్వాతంత్ర పోరాటంలో చిరస్మరణీయంగా నిలిచిన మహోన్నత వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు పందిరి యాదగిరి, గుబ్బల లక్ష్మీనారాయణ, పిఎస్ఎన్ రాజు, రామకృష్ణ, వల్లభనేని రమణ, శేషా చారి, దుర్గా రావు, టెంపుల్ కమిటీ ప్రెసిడెంట్ తిప్పా రెడ్డి, సెక్రెటరీ కంచ కృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజబాబు, కోశాధికారి మస్తాన్ బాబు, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు

**పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మరియు రఘునాథ్ రెడ్డి మరియు ఆర్యవైశ్య ప్రముఖులు**



**శేరిలింగంపల్లి,మే 7 (వార్తాప్రభ):**చందానగర్ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ లో గల శ్రీ సీతారామంజనేయ దేవాలయం లో ఆర్య వైశ్య ఏ.వి.ఎఫ్ ఐక్య వేదిక,ఆర్య వైశ్య సంఘం చందానగర్ వారి ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి జయంతి వేడుకలలో భాగంగా నిర్వహించిన కళశ యాత్ర మరియు కుంకుమ పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,ఆర్య వైశ్య సంఘం సభ్యులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం సభ్యులు పబ్బ మల్లేష్ గుప్త,పసుమర్తి శ్రీనివాస్ గుప్త,దారా లక్ష్మణ్ గుప్త,కే ఎస్ సంపత్ కుమార్ గుప్త,జయకృష్ణ గుప్త,నటరాజ్ గుప్తా,బడంపేట్ వెంకటేష్ గుప్త, వనమా శ్రీనివాస్ గుప్త,పబ్బ శ్రీనివాస్ గుప్త,ఐత భాస్కర్ గుప్త,చిన్నం సత్యనారాయణ గుప్త,కోటేశ్వర రావు,పృథ్వీ గుప్త,కే వి గుప్త,జయకిశోర్ గుప్త,నటరాజు గుప్త,లక్ష్మి అన్నపూర్ణ,గాయత్రీ,లలిత మరియు సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## జయహెూ భారత్

### సింధూర్ సివంగిలకు సెల్యూట్


"అసలు వాళ్లిద్దరూ నడచి వస్తుంటే ఆడ పులులు గుర్తుకొచ్చాయట! బూజ్ బంప్స్ అట! వారు మాట్లాడుతున్నంత సేపు అలాగే చూస్తుండి పోయారట! నోట మాటల్లేవు అట! ఏమి ఆత్మ విశ్వాసం రా! ఆ జాబ్ అలాంటిది" అని చెబుతుంటే వింటున్న నాలోనూ ఉత్తేజం, ఉత్సాహం పెల్లుబుకింది! అసలు దేశ భద్రతా చరిత్రలోనే ఇలా ఒక ఆపరేషన్ కు ఇరువురు మహిళలు నాయకత్వం వహించడం మొదటిసారి! దానికన్నా ముఖ్యమైంది... ఆపరేషన్ సక్సెస్ అయ్యాక దేశ ప్రజలకు వివరించే క్రమం ఎప్పుడూ పురుష అధికారులే తీసుకుంటారు! కానీ, మొట్టమొదటిసారి మీడియా ముందుకు వచ్చి జరిగింది వివరించే అవకాశం ఆ సివంగులకే ఇచ్చారు! ఒకరు ఆర్మీ కల్నల్ సోఫియా ఖురేషి, మరొకరు ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్! ఇద్దరూ ఇద్దరే మిస్సైల్స్ లా కనిపించారు! మనం ఇక్కడ ముస్లిం లు హిందువులు అంటూ తెగ రెచ్చిపోతాం! సోషల్ మీడియాలో యుద్ధం చేసేస్తాం! కానీ, రక్షణ శాఖ ఆధ్వర్యంలో భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కు ఆర్మీ దళానికి నాయకత్వం వహించింది గుజరాత్ కు చెందిన ముస్లిం మహిళ సోఫియా ఖురేషి! ఆమె భర్త, తండ్రి, తాత అందరూ భారత ఆర్మీ అధికారులే! 2016లోనే పూణే లో జరిగిన బహుళ జాతీయ సైనిక విన్యాసం ఎఫ్ 18కు నాయకత్వం వహించి తొలి మహిళా లెఫ్టినెంట్ కల్నల్ గా సోఫియా చరిత్ర సృష్టించారు! యుయన్ శాంతి పరిరక్షణ మిషన్ లోనూ తన సత్తా చాటుకున్నారు! ఆమె ఇవాళ ఆపరేషన్ సింధూర్ గురించి వివరించి "సైన్యంలో చేరండి" అంటూ ముగించి యువతకు ముఖ్యంగా అమ్మాయిలకు గొప్ప పిలుపునిచ్చారు.ఆమెకు చిన్నప్పుడు వ్యోమిక అని ఎందుకు పేరు పెట్టారో కానీ ఆ పేరును సార్థకం చేసుకుంది ఎయిర్ ఫోర్స్ దళ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్! ఆపరేషన్ సింధూర్ లో వైమానిక దాడులకు ఆమె నాయకత్వం వహించారు! ఇంజనీరింగ్ పూర్తి చేసి ఇంట్లో వాళ్ళు వారించినా ఆమె పట్టుబట్టి వైమానిక దళంలో హెలికాప్టర్ పైలట్ గా చేరారు! చేతక్, చీతా యుద్ధ హెలికాప్టర్లను నడపడంలో ఆమె సివంగి! కొండల్లో లోయల్లో హెలికాప్టర్ నడపడంలో దిట్ట! అందుకే జమ్ము కాశ్మీర్, అరుణాచలప్రదేశ్ లలో జరిగిన పలు రెస్క్యూ ఆపరేషన్స్ లో వ్యోమికాను మాత్రమే రంగంలోకి దించుతుంది భారత వైమానిక దళం! మొత్తానికి మన ఇండియా ఇటు మాక్ డ్రిల్ అని ప్రకటించి కాస్త ఎడమార్చి అటు పాక్ ఉగ్రవాదుల పై ముందస్తు యుద్ధం చేసి దిగ్విజయంగా ముగించింది! జయహెూ భారత్! కేవలం 27 నిముషాల్లో తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసేసింది మన సైన్యం! పాక్ తొండి చేస్తూ అంగీకరించక పోయినా దాదాపు వంద మంది వరకు ఉగ్రవాదులు ఈ సింధూర్ ఆపరేషన్ లో హతమయ్యారని తెలుస్తోంది! 26 మంది భారత మహిళల సింధూరాన్ని చెరిపేసిన పాక్ ఉగ్రవాదులను 27 నిముషాల్లో మట్టి కరిపించి ప్రతీకారం తీర్చుకుంది! ఈ ఆపరేషన్ కు సింధూర్ అని నామకరణం చేయడం, ఆర్మీ, వైమానిక దళాలకు మహిళలు నాయకత్వం వహించడం భారత రక్షణ శాఖ తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయం దిగ్విజయం అయ్యింది! పాక్ ఉగ్రవాదులు భారత అమాయక పర్యాటకుల ప్రాణాలు నిర్దాక్షిణ్యంగా తీసినా, మన సైన్యం మాత్రం మామూలు జనం జోలికి వెళ్ళకుండా గొప్ప మానవతను చాటుకుంది! పాకిస్థాన్ తోక ముడిచింది! యుద్ధం చేసే ఆలోచన లేదంటూ ఐక్యరాజ్య సమితిని ఆశ్రయించింది! జయహెూ భారత్!

## వాసవీ మాత సేవలో మల్లాది విష్ణు



**విజయవాడ సెంట్రల్, మే 7:(వార్తాప్రభ ప్రతినిధి)** ఆర్యవైశ్యుల ఆత్మగౌరవం కాపాడటం కోసం అగ్నిప్రవేశం చేసి.. ఆత్మార్పణ చేసుకున్న చల్లని తల్లి వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మ వారని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. వాసవీ మాత జయంతిని పురస్కరించుకుని సత్యనారాయణపురంలోని కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు వైఎస్ జగన్మోహన్ రెడ్డిపైన, నియోజకవర్గ ప్రజలపైన ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఆయన వెంట నాయకులు సనత్, నాదార్స్ శ్రీను, చల్లా సుధాకర్, కొల్లూరు రామకృష్ణ తదితరులు ఉన్నారు

## బద్దకమే బద్ధ శత్రువు



కనిపించని శత్రువు
పతనానికి హేతువు
బ్రతుకులో బద్ధకం
కలుగుజేయు నష్టం
ప్రగతికి అవరోధం
మితిలేని బద్ధకం
తగ్గించుకున్న చాలు
దూరముంటే మేలు
బద్ధకానికి వశం
అయితే నాశనం
తెలుసుకో ఈ నిజం

జాగ్రత్త అనుదినం
రవి కాంతి చురుకుదనం
విలువైన బహుమానం
కల్గియుంటే గనుక
బాగుపడును జీవితం

**గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు,
ఎమ్మిగనూరు,
సెల్: 9866414580

# సుష్మా గౌడ్ 26వ జన్మదిన సందర్భంగా సుష్మా గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజాహిత సేవలు

- మహిళలకు కుట్టుమిషన్లు, దివ్యంగులకు మూడు చక్రాలు సైకిళ్ళు పంపిణీ
- చదువుల్లో ప్రతిభ కనపరిచిన పేద విద్యార్థుల కు 1,60,000 రూపాయలు స్కాలర్షిప్ లు పంపిణి





**గుంటూరు టౌన్ మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సుష్మా గౌడ్ ఫౌండేషన్ కార్యాలయం లో సుష్మా గౌడ్ 26వ జయంతి సందర్భంగా నిరుపేద మహిళా కు కుట్టుమిషన్,దివ్యంగులకు మూడు చక్రాలు సైకిళ్లు ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే చదువుల్లో తమ తమ ప్రతిభ కనపరిచిన పేద విద్యార్థుల కు బుధవారం 1,60,000 రూపాయలు స్కాలర్షిప్ పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షులు జల్లెడ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త పామర్తి సాంబశివరావు, గుంటూరు జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు రాష్ట్ర గౌడ సంఘ నాయకులు వీరంకి రంగారావు, గౌడ సేవా ట్రస్ట్ ఉపాధ్యక్షులు చెన్ను శ్రీనివాస్ కుమార్ చేతులు మీద గా పంపిణి జరిగింది. సంస్థ అధ్యక్షులు తన ప్రసంగం లో మేము చేసే ఈ చిరు సహాయం ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సంస్థ కార్యదర్శి జల్లెడ ఓంకారం. ఉపాధ్యక్షులు నాగ వెంకట శివ ప్రసాద్ గౌడ్ కోశాధికారి జల్లెడ జయ సుస్మిత రావు గౌడ్. ప్రధాన కార్యదర్శి జల్లెడ సుష్మారావుగౌడ సహా కార్యదర్శి హరిత గౌడ్ ఆరెపల్లి విగ్నేశ్వరమ్మ ,బోయపాటి శ్రీకాంత్ చౌదరి దొంతగాని సాయి గౌడ్, ఉయ్యూరు రఘ తదితరులు పాల్గొన్నారు. కాగా గత 26 సంవత్సరాల క్రితం దివంగతరాలైన సుష్మా గౌడ్ భౌతికంగా లేకపోయినా ఆమె జ్ఞాపకాలను ప్రజల్లోకి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు రూపేణా సజీవం చేస్తున్న సుష్మా గౌడ్ ఫౌండేషన్ సంస్థ నిర్వాహకుల ప్రజా సేవలు అభినందరణీయమని పలువురు కొనియాడారు.

# వాహన చోదకులరా...తస్మాత్ జాగ్రత్త

- ఈ సారి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే మీ... మీ... జేబులకు చిల్లు పడ్డట్టే......
- జరిమానాలు భారీగా పెంచారు..ఇక బాదుడే.. బాదుడు...

(యేమినేని వెంకట రమణ)

**విజయవాడ పశ్చిమ మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మోటారు వాహనాల చోదకులరా... తస్మాత్ జాగ్రత్త..విజయవాడలో ట్రాఫిక్ పోలీసులు కొన్నాళ్ల ఒంటికాలుపై నిలబడి కొంగ జపం చేసిన చందంగా కొంత విరామం ఇచ్చినా.. నేడు కుబుసం విడిచిన పాముల్లా నగరంలో అన్ని ప్రధాన రహదారుల్లో నేడు అదిరిపోయే జరిమానాలు విధిస్తూ మీ మీ జేబులకు చిల్లు పడిన చందంగా భారీగా వసూళ్లు చేస్తున్నారు. కొన్నాళ్ల విరామం ఇచ్చినా తిరిగి మళ్ళీ విజృంభించి భారీగా జరిమానాల టారీఫ్ తో రంగప్రవేశం చేశారు. గతంలో నయానా, భయానా ...సామవేద దాన దండోపాయాలు ఉపయోగించి వాహనాలు చోదకులకు ట్రాఫిక్ నిబంధనలు... వాటి ఉల్లంఘన జరిగే నష్టాలు వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగిస్తే జరిమానా విధించారు. దీనివల్ల విధుల్లో వున్న పోలీసులు అడ్డగోలుగా దూషణలు ఎదుర్కొన్నారు.వారి ఇబ్బందులు ఎలా ఉన్నాగాని వాహనాల చోదకుల్లో 90 శాతం మార్పు వచ్చిందని పోలీసు అధికారులు తెలిపారు. ఇదిలావుండగా కొంతకాలంగా స్తబ్దంగా ఉన్న ట్రాఫిక్ పోలీసులు ఈ సారి దిమ్మదిరిగే టారిఫ్ తో విజయవాడ నగరంలో ట్రాఫిక్ పోలీసులు కాపు కాస్తున్నారు. అందుకే వాహనాల చోదకులు చాలా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గతంలో హెల్మెట్ లేకుంటే



కేవలం రూ 130 మాత్రమే జరిమానా విధించేవారు.కానీ నేడు హెల్మెట్ లేకుండా మోటార్ సైకిల్ నడిపితే జరిమానా రూ 1035 లకి పెంచారు. అలాగే డేంజరస్ డ్రైవింగ్ కి రూ 1035 .డ్రైవింగ్ లైసెన్సు లేకుంటే రూ 5,000 లు, వాహనాలకు ఇన్స్యూరెన్స్ లేకుంటే రూ 2,000 లు ,ఆటో డ్రైవర్లు యూనిఫామ్ లేకుంటే రూ 335 లు, వాహనాలు డాక్యుమెంట్స్ లేకుంటే రూ 185 లు, జరిమానా విధిస్తూ మీ మీ జేబులు చిల్లు పడేలా చేస్తున్న ట్రాఫిక్ పోలీసుల బారినుంచి బయట పడాలంటే వాహనాల చోదకులు తప్పనిసరి గా ట్రాఫిక్ నిబంధనలు పాటించి ఇలాంటి జరిమానాలకు తావివ్వకుండా జాగ్రత్తగా గమ్యం చేరుకొంటారని ఆశిద్దాం....

# అల్లూరి త్యాగం తెలుగు జాతికే గొప్ప గౌరవం

**వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు**



**విజయవాడ పశ్చిమ మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గిరిజన హక్కుల కోసం పోరాడి, వారిలో స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు త్యాగం తెలుగు జాతికే గొప్ప గౌరవమని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా బుడమేరు వంతెన వద్దనున్న ఆ మహనీయుని విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. మన్యం ప్రజల హక్కుల కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి అని ఈ సందర్భంగా మల్లాది విష్ణు కీర్తించారు. స్వాతంత్ర్య సమరంలో అల్లూరి జరిపిన పోరాటం ఓ ప్రత్యేక అధ్యాయమని కితాబిచ్చారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే ప్రాణాలను అర్పించిన మహెూజ్వల శక్తి అని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం జీవితాలను త్యాగం చేసిన ఆ మహనీయుని నుంచి యువత స్ఫూర్తి పొందాలన్నారు. ఆ మన్యం వీరుని ఆశయాలే ఆదర్శంగా గిరిజన సంక్షేమానికి గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విశేషంగా కృషి చేసిందని మల్లాది విష్ణు తెలిపారు. అల్లూరి పేరిట నూతన జిల్లా ఏర్పాటు ఓ చారిత్రాత్మక నిర్ణయమని వ్యాఖ్యానించారు. లంబసింగిలో అల్లూరి మ్యూజియం ఏర్పాటుకు 22 ఎకరాలను గత ప్రభుత్వం కేటాయించినట్లు పేర్కొన్నారు. అల్లూరి స్ఫూర్తితో వివక్షలకు తావులేని సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని.. అదే మనం అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు మురళీ కృష్ణంరాజు, పట్టాభి రామరాజు, చల్లా సుధాకర్, శ్యామ్, కృష్ణయ్య, దుర్గారావు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో డ్రోన్ టెక్నాలజీ సెంటర్ గా ఆర్కే ఇంజనీరింగ్ కళాశాల

**కళాశాల ఛైర్మన్,చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య**



**ఇబ్రహీంపట్నం,మే 07(వార్తా ప్రభ ప్రతినిధి):** రాబోయే భవిష్యత్తులో అందరికీ అందుబాటులో ఉండే విధంగా డ్రోన్ టెక్నాలజీ సెంటర్ గా ఆర్కే ఇంజనీరింగ్ కళాశాల ను తీర్చిదిద్దుతామని తెలిపారు కళాశాల చైర్మన్ మరియు చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య.స్థానిక ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో డ్రోన్ టెక్నాలజీ పై వర్క్ షాప్ నిర్వహించారు. వారం రోజులగా జరుగుతున్న వర్క్ షాప్ బుధవారం నాడు ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ మరియు చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, సెక్రటరీ డాక్టర్ మద్దులూరు మహేంద్ర నాథ్, కోశాధికారి మద్దూలూరి అమర్నాథ్ పాల్గొన్నారు.ఈ సదస్సులో విద్యార్థులు ప్రస్తుతం డ్రోన్ ఎలా ఉపయోగపడుతుంది, సాంకేతికత ద్వారా ప్రజలకు ఎలా మంచి జరుగుతుంది, ఎలాంటి సందర్భంలో డ్రోన్ వినియోగించాలి అనే అంశాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాలకొండయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో కళాశాల డ్రోన్ టెక్నాలజీ కి సెంటర్ గా తీర్చిదిద్దుతామని, రాష్ట్ర రాజధానికి సమీపంలో ఉండి,దానికి అనుగుణంగా ఎదగాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ప్రభుత్వ ఏర్పాటు చేసే డ్రోన్ సోలో ఈసారి కళాశాల విద్యార్థులు పాల్గొని ప్రత్యేకత చూపించాలని అన్నారు. విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైన ఇలాంటి సదస్సులు నిర్వహిస్తున్న కళాశాల అధ్యాపక బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.డాక్టర్ మహేంద్రనాథ్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన కార్యక్రమాలు నిర్వహించడంలో కళాశాల ఎప్పుడు ముందుంటుందని, దానిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చివరగా డ్రోన్స్ షో అందరినీ విశేషంగా ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, అధ్యాపకులు డాక్టర్ నరేష్, డాక్టర్ వి మురళీకృష్ణ,కే గురుకిషన్, ఇతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సుజనా చౌదరి కోలుకోవాలని పూజలు



**విజయవాడ పశ్చిమ మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కుడి భుజానికి గాయమై చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఉండాలని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో తెలుగు యువత నాయకులు దాడి మురళీకృష్ణ, గడ్డిపాటి కిరణ్ నేతృత్వంలో చిట్టినగర్ కొత్త అమ్మవారి గుడిలో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. సుజనా చౌదరి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని భగవంతుడిని వేడుకున్నారు. కార్యక్రమంలో దినేష్ యాదవ్, హరి కిషోర్, నవీన్ కుమార్, పాలేటి శివ బిజెపి నేతలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే"సుజనా".త్వరగాకోలుకోవాలని'పరవే ఃశ్వరునికి పాలభిషేకం""" పూజలు చేసినలిఅడ్డూరి శ్రీరామ్"""బిజెపి నేతలు







**విజయవాడ పశ్చిమ మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కేంద్ర మాజీ మంత్రి , పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఇటీవల జరిగిన ప్రమాదం స్వల్పంగా గాయపడ్డ విషయం తెల్సిందే.నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్న యలమంచిలి సృజనా చౌదరి లండన్ పర్యటన లో భాగంగా ప్రమాదశాత్తు గాయపడిన ఆయన ఆ పరమేశ్వరుని దయతో, ప్రజలందరి ఆశీర్వాదంతో, త్వరగా కోలుకోవాలని పరమేశ్వరుని సన్నిధి విజయవాడ శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారికి (పాత శివాలయంలో) బీజేపీ నాయకులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ చేతుల మీదుగాస్వామివారికి. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే సుగుణ చౌదరి వారి పేరు గోత్రాలతో స్వామివారికి పాలాభిషేకం జరిపించారు..ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కోశాధికారి అవ్వారు బుల్లబ్బాయి, జిల్లా కార్యదర్శి వేరుకొండ ఉమాకాంత్, మండల జనరల్ సెక్రటరీ బన్నా బత్తుల సోమేశ్వరరావు, మండల వైస్ ప్రెసిడెంట్ కందుల సుబ్రహ్మణ్యేశ్వరరావు, సాయిరాం, దేవస్థానం పాలక మండలి చైర్మన్ బొమ్ము మధు, నాగోతి శ్రీనివాసరావు (ఎన్ ఎస్ ఆర్), తదితరులు కార్యక్రమంలో పాల్గొని సృజన చౌదరి ఆరోగ్యం కోలుకోవాలనిఅభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## దేశంలో అలజడులు సృష్టించేలా మెసేజ్ ఫార్వర్డ్ చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు

**జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు**



**మచిలీపట్నం మే 7:(వార్తాప్రభ ప్రతినిధి)** పాకిస్తాన్ పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఉద్వేషపూరితమైన సమాచారాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా షేర్ చేసిన, పోస్ట్ చేసిన ఆడియో, వీడియో మెసేజ్ ల రూపంలో గ్రూపుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరించిన అటువంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని జిల్లా ఎస్ పి ఆర్.గంగాధరరావు తెలిపారు ఏదైనా మెసేజ్ ఫార్వర్డ్ చేసేముందు అది వాస్తవమైనదా కాదా అని నిర్ధారించాక గ్రూపుల్లో షేర్ చేయాలి అన్నారు. అలా కాకుండా మెసేజ్లను ఫార్వర్డ్ చేస్తే గ్రూప్ అడ్మిన్లే బాధ్యత వహించాల్సి ఉంటుంది అన్నారు. పోలీస్ వారి ఆదేశాలను మీరి అవాస్తవమైన, విద్వేషపూరితమైన మెసేజ్లను, ఆడియో, వీడియోలను షేర్ చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు అన్నారు జిల్లా ఎస్పీ.

## ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి ఛైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన భానుమూర్తి.



**మచిలీపట్నం మే 7:(వార్తాప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా నియమించబడిన ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి చైర్మన్ డాక్టర్ శ్రీహరి రావు ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రి ఉప పర్యవేక్షణ అధికారి డాక్టర్ భానుమూర్తి. తాను వైద్య విద్యాభ్యాసం చేస్తున్నప్పుడు డాక్టర్ శ్రీహరి రావు బాగా సుపరిచితులు అని ఆయన గతంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నందు ఎన్నో పదవి బాధ్యతలు చేపట్టారని తెలిపారు. శ్రీహరి రావు నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేస్తున్నప్పుడు డాక్టర్ భానుమూర్తి కార్యదర్శి పదవిలో ఉన్నానని పాత జ్ఞాపకాలను గుర్తు చేశారు . ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యుల సమస్యలు పరిష్కరించడానికి ముందుంటానని తెలిపారు. అదేవిధంగా ఆసుపత్రిలో ప్రభుత్వ వైద్యుల సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

# ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు తరలిరండి

## - గుత్తా హరి పిలుపు



**అనంతపురము, మే 7:(వార్తాప్రభ ప్రతినిధి)**శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో మే 10, 11 తేదీల్లో ఏలూరులో జరిగే ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు తరలిరావాలని శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఉపాధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరి సర్వోత్తమ నాయుడు పిలుపునిచ్చారు. కార్యక్రమ కన్వీనర్, జాతీయ ప్రధానకార్యదర్శి డాక్టర్ తేలి పార్థసారథి ఆధ్వర్యంలో ఏలూరు లోని శ్రీమహాలక్ష్మి గోపాలస్వామి కళ్యాణమండపంలో ఘనంగా ఏర్పాట్లు సాగాయన్నారు. అంతర్జాతీయ సమన్వయకర్త, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి ఆర్గనైజర్ గా, జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీ భూషణం కో కన్వీనర్ గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. వర్తమాన కవులు, కళాకారులు, రచయితలను ప్రోత్సహించే ఉద్దేశంతో అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో నిరంతర సాహితీ క్రతువు కొనసాగిస్తున్నామన్నారు. ఏలూరులో రెండు రోజులపాటు ప్రపంచ స్థాయిలో తెలుగు సాహితీ సంబరాల్లో ప్రపంచ కవితోత్సవం, తెలుగు సాహిత్య సదస్సు, చర్చాగోష్టి, రంగస్థలం ప్రదర్శనలు, పలు రకాల సంప్రదాయ కళా ప్రదర్శనలు, జానపదం కూచిపూడి, భరతనాట్యం తదితర సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. అమ్మకు వందనం పేరిట పలువురు మహిళా మూర్తులకు మాతృదేవోభవ, ఐడియల్ మదర్ అవార్డులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. పలువురు భాషావేత్తలు, ప్రముఖ కవులు, రచయితలు, కళాకారులకు ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు వివరించారు. తెలుగు భాష, సాహిత్యం, కళలు, సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణలో భాగంగా ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రెండు వేల మందికి పైగా ప్రతినిధులు నమోదు చేసుకున్నారని, పాల్గొన్న వారందరికీ జ్ఞాపిక, శాలువా, ప్రశంసా పత్రం, పూలదండతో ఘనంగా సత్కరించనున్నట్లు చెప్పారు. ఉదయం, రాత్రి అల్పాహారం, మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఇదొక సాహిత్య చారిత్రక ఘట్టమని, ప్రపంచ సాహిత్య చరిత్రలో వరుసగా శ్రీశ్రీ కళావేదిక చేస్తున్న నాలుగో వరల్డ్ రికార్డు కార్యక్రమంగా నిలుస్తుందన్నారు. సాహిత్యం వ్యాపారం కాకూడదనే ఉద్దేశంతో, ప్రతిభ ఉండి ప్రోత్సాహం లేని వారందరినీ గుర్తించి ప్రోత్సహించాలనే లక్ష్యంతో శ్రీశ్రీ కళావేదిక పనిచేస్తున్నదన్నారు. ఇప్పటివరకు 147 జాతీయ శతాధిక సమ్మేళనాలు, సాహిత్య సదస్సులు, కళారంగ ప్రదర్శనలు నిర్వహించామన్నారు. ఏలూరులో జరిగే 148వ కార్యక్రమం నాలుగో ప్రపంచ రికార్డు కార్యక్రమంలో నిలుస్తుందని గుత్తా హరి వివరించారు.

## విద్యార్థి దశనుండే పుస్తక పఠనం అలవర్చుకోవాలి

### - జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ



**మచిలీపట్నం మే 7:(వార్తాప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం వేసవి సెలవుల దృష్ట్యా విద్యార్థులకు జిల్లా గ్రంథాలయం నందు పఠన శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. విద్యార్థుల పఠన శిక్షణ తరగతులను మంగళవారం కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ పర్యవేక్షించారు. విద్యార్థి దశ నుండే విద్యార్థులు గ్రంథాలయం లో పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని అన్నారు. రానున్న రోజుల్లో పుస్తక పఠనం ఉన్నత ఉద్యోగాలలో స్థిర పడటానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మకు తెలుగు భాషలో అచ్చువేసిన పుస్తకాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు సాహిత్య సభ్యులు రాజేంద్రప్రసాద్, గ్రంథాలయ ఉద్యోగులు, నగరంలోని ప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ జయంతి సందర్భంగా మజ్జిగ పంపిణీ



**జగ్గయ్యపేట, మే 7 (వార్తప్రభ)** జగ్గయ్యపేట వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా స్టీల్ కోట్ల సెంటర్ లో జిల్లా వాసవి సేవాసమితి అధ్యక్షుడు యన్నాకుల రాంబాబు స్టీల్ షాపు వద్ద వాసవీ సేవా సమితి చలివేంద్రం వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్ర మాన్ని నియోజకవర్గ ఏపీఎంపీఏ జర్న లిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు కాకరపర్తి వెంకట రమేష్, జిల్లా వాసవీ సేవా సమితి అధ్యక్షుడు యన్నాకుల రాంబాబు, గౌరవాధ్యక్షుడు పేరూరు నరసింహారావు, కార్యదర్శి పెనుగొండ రామకృష్ణ, వాసవి సేవాసమితి మహిళ విభాగం అధ్యక్షురాలుతో వాసానాగమణి లతో కలిసి ప్రారంభించారు. మట్టపల్లి శాంత కుమారి జ్ఞాపకార్థం వారి భర్త మోహన్ రావు వితరణతో మజ్జిగ పంపిణీ, హైదరాబాద్ కు చెందిన జానకి రామారావు వితరణ తో కూలింగ్ మంచినీరు పంపిణీ జరిగింది. ఈ కార్య క్రమంలో వాసవీ సేవా సమితి ప్రతినిధులు చిన్నం సీతారామ ప్రసాద్, చౌట రమేష్, కర్లపాటి కొండ, మోటమర్రి లక్ష్మీ, రాజశేఖర్, జిల్లా ఏపిఎంపిఏ ప్రధాన కార్యదర్శి కళ్యాణపు సూర్య ప్రకాష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మెటికల శ్రీనివాసరావు, పీఆర్ఓ కరిశే మధు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసవీ సేవా సమితి ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు, నియోజకవర్గ ఏపీఎంపీఏ అధ్యక్షుడు కాకరపర్తి వెంకట రమేష్ ను ఆత్మీయంగా సత్కరించారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేసి ఆశాలను కార్మికులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలి - సిఐటియు

**వత్సవాయి మే 7 (వార్తప్రభ)** మే 20న జరగబోయే జాతీయ సమ్మె పాల్గొంటామని తెలియజేస్తూ వత్సవాయి మెడికల్ ఆఫీసర్ డా.హర్షిద కి వినతి పత్రం ఇచ్చిన ఆశాలు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బి.రాము మాట్లాడుతూ ఆశాలను కార్మికులుగా గుర్తించి కనీసవేతనం 26 వేలు ఇవ్వాలని, ఒప్పంద జీఓలు విడుదలచేయాలని,ఆశల నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులను యజమానులకు కట్టుబానిసలుగా మార్చేల లేబర్ కోడ్సు తెచ్చిందని. దీని వలన కార్మికులు ఇప్పటికే ఉన్న హక్కులను కోల్పోతారని. కావున లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు, కార్మిక చట్టాలు అమలు చేయాలని వంటి డిమాండ్స్



క్రై కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు మే 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని20 ఏళ్ళగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్న ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం చెల్లించాలని కోరారు.

## శ్రీరామ్ వారి వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర, దారపనేని



**కనిగిరి మే 7 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం పామూరు పట్టణ ప్రముఖ రియల్టర్ , సీఎస్ పురం తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు సోదరులు శ్రీరామ్ వెంకట్రావు శ్రీమతి ప్రమీల దంపతుల ఏకైక పుత్రుడు చిరంజీవి నవీన్, గుంటూరు జిల్లా వాస్తవ్యులు అడపాల శ్రీనివాసరావు శ్రీమతి ప్రసన్న రాణి దంపతుల కుమార్తె నాగజ్యోతిల వివాహ వేడుకలు బుధవారం పామూరు పట్టణంలోని పువ్వాడి రాధాకృష్ణ కన్వెన్షన్ హాలులో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య, తూర్పు కట్టకిందపల్లి మాజీ సర్పంచ్ , నీటి సంఘం చైర్మన్ గురు స్వామి, ఉప్పు గళ్ళ సురేష్, నుచ్చు పొద టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు ఆరెకొండ హరిప్రసాద్, మోపాడు టిడిపి నాయకులు యర సింగ్ రాయుడు శ్రీరామ్ వారి కుటుంబ సభ్యులు, అడపాల వారి కుటుంబ సభ్యులు వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## యోగా లో వరల్డ్ రికార్డు యూనియన్ వారిచే గుర్తింపు పొందిన వారిని సత్కరించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**జగ్గయ్యపేట మే 7 (వార్తప్రభ )**లండన్ కు చెందిన ప్రపంచ రికార్డు యూనియన్ వారిచే గుర్తింపు పొందిన జగ్గయ్యపేట,కొణకంచి కి చెందిన ఇద్దరు యోగ టీచర్లను బుధవారం నాడు ఉదయం జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) ప్రత్యేకంగా సత్కరించారు. ఈ ఇరువురు ఏప్రిల్ 7వ తేదీ అరకులో జరిగిన ప్రపంచ రికార్డు 108 నిమిషాల్లో 108 సూర్య నమస్కారాల కార్యక్రమంలో జగ్గయ్యపేట వాసులు సిరిపిరెడ్డి లీలావతి,కొణ కంచికి చెందిన కన్నేటి అశ్వని లు పాల్గొన్నారు. శ్రీ పతంజలి శ్రీనివాస్ అద్వర్యంలో 21850 మంది గిరిజన విద్యార్థులతో కలసి వీరు కూడా అరకు వేదిక అక్కడి ప్రభుత్వ జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. లండన్ కు చెందిన వరల్డ్ రికార్డు యూనియన్ ఈ కార్యక్రమాన్ని ప్రపంచ రికార్డు గా గుర్తించినది.ఎన్. టి.ఆర్.జిల్లా పరిధిలో వీరు ఇద్దరే ఈ ఘనత సాధించడం విశేషం.వీరికి వచ్చిన ధ్రువ పత్రాలను ,మెమోటోలను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వారిని శాలువాతో సత్కరించి అందజేశారు. కార్యక్రమంలో కరణం



లుగేంద్ర పిళ్ళై పాల్గొన్నారు.

## సమారంగం చౌక్ లో మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



**విజయవాడ పశ్చిమ, మే 7:(వార్తా ప్రభ ప్రతినిధి)**వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి పురస్కరించుకుని వాసవి విజయవాడ ఆధ్వర్యంలో సామరంగం చౌక్ లో బుధవారం ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని పారిశ్రామిక ప్రముఖులు చిట్టూరి నాగేంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడాన్ని ఉన్నతమైన సేవా కార్యక్రమాలు వర్ణించారు. వాసవి మాత జయంతి సందర్భంగా బుధవారం ప్రత్యేకంగా మజ్జిగ పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షులు చిట్టా అమర్ సుధీర్, కార్యదర్శి రామచంద్రరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మంచి నీటి సమస్యను 24 గంటల్లో పరిష్కరించిన ఎమ్మెల్యే



**పెనుగంచిప్రోలు, మే 7( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండలంలోని లింగగూడెం గ్రామంలో గత వారం రోజులు గా నెలకొని ఉన్న మంచినీటి సమస్యను పరిష్కరించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య కి, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్, (తాతయ్య) కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. గత కొన్ని రోజులుగా లింగగూడెం గ్రామానికి వచ్చే మంచినీటి పైప్ లైన్ మరమ్మత్తులకు గురై మంచినీటి సరఫరా నిలిచిపోయింది. ఈ విషయాన్ని గ్రామ ప్రజలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి సమస్యను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ వారి దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యపై వెంటనే స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి 24 గంటల్లోనే గ్రామానికి మంచినీరు సరఫరాని పునరుద్ధించారు. సమస్య పై వెంటనే స్పందించిన మండల దేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య కి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ ( తాతయ్య) కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉగ్రవాద స్థావరాలు, శిబిరాలపై దాడి అనివార్య చర్య

### పార్టీ ముఖ్య నాయకులతో వైయస్ జగన్




**తాడేపల్లి,మే 7:(వార్తాప్రభ ప్రతినిధి)**వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్లమెంటు నియోజకవర్గాల పార్టీ పరిశీలకులు, పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లతో సమావేశమైన మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఈ సమావేశానికి ముందు పార్టీ ముఖ్యనేతలతో వైయస్ జగన్ కాసేపు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావించిన వైయస్ జగన్ ఏమన్నారంటే..:భారత్‌లో రక్తపాతం సృష్టిస్తున్న ఉగ్రవాదుల, వారి శిబిరాలు, స్థావరాలపై చర్యలు అనివార్యం. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం, ఉగ్రవాదుల దాడుల నుంచి తన పౌరులను రక్షించుకోడం అన్నది దేశానికి అత్యంత ముఖ్యమైన కర్తవ్యం. కశ్మీర్‌లోని పహల్గావ్‌లో ఉన్న బైసరన్ వ్యాలీకి పర్యాటకులుగా వెళ్లిన అమాయక పౌరులపై ఉగ్రవాదుల దాడి మానవత్వంపై జరిగిన దాడి. అలాంటి ఉగ్ర చర్యలపై భారత రక్షణ దళాలు గట్టిగా స్పందించాయి.



ఆపరేషన్ సిందూర్ అనివార్యమైన చర్య. భారత రక్షణ బలగాలకు యావత్‌దేశం అండగా నిలుస్తుంది. దేశ పౌరుల భద్రత ధ్యేయంగా రక్షణ బలగాలు తీసుకుంటున్న చర్యలకు దేశమంతా మద్దతుగా నిలుస్తోందన్నారు.

## ఏపియంపిఏ అధ్యక్ష,కార్యదర్శులు కాకరపర్తి రమేష్,గడ్డం రాంబాబు ల ఘనంగా పుట్టిన రోజు వేడుకలు



**జగ్గయ్యపేట మే 7 (వార్తప్రభ)** పట్టణ ఆంధ్రజ్యోతి పత్రిక సీనియర్ జర్నలిస్టు, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఏపియంపిఏ) జగ్గయ్యపేట అధ్యక్షులు కాకరపర్తి రమేష్ పుట్టిన రోజు,కార్యదర్శి మరియు వార్త ప్రభ నియోజకవర్గ సీనియర్ జర్నలిస్టు గడ్డం రాంబాబు పుట్టిన రోజు మరియు వారి వివాహం దినోత్సవం సందర్భంగా మీడియా అసోసియేషన్ సభ్యులు వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారిరువురితో కేక్ కట్ట చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏపియంపిఏ జిల్లా కార్యదర్శి కళ్యాణపు సూర్యప్రకాశరావు,ఏపియంపిఏ జిల్లా పిఆర్ఓ మెటికల శ్రీనివాసరావు,ఏపియంపిఏ సభ్యులు కరిసే మధు తదితరులు పాల్గొన్నారు.

## పహాల్గాంలో ఉగ్రమూకల చర్యకు ప్రతిచర్య "ఆపరేషన్ సిందూర్"

- పర్యాటకుల మరణానికి కారణమైన వారిపై ప్రతీకారం తీర్చుకోవడం నిజమైన నివాళిగా భావిస్తున్నాం
- ఉగ్రవాదం అంతం కావడమే అంతిమ లక్ష్యం కావాలి
- కందుల దుర్గేష్, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు

**విజయవాడ, మే 7:(వార్తాప్రభ ప్రతినిధి)**అందమైన ప్రదేశాలను చూసి ఆస్వాదించేందుకు, ఆహ్లాదమైన వాతావరణంలో గడిపేందుకు వెళ్లిన అమాయకులైన పర్యాటకులను అన్యాయంగా పొట్టనబెట్టుకున్న ఉగ్రమూకల చర్యకు ప్రతిచర్యే "ఆపరేషన్ సిందూర్" అని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.. పహల్గామ్ దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకోవడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. భారత సాయుధ బలగాలు ఉగ్రవాద శిబిరాలపై మెరుపుదాడి చేసి గట్టి సమాధానమిచ్చాయని, తీవ్రవాదంపై భారత ఉక్కు సంకల్పానికి ఇది ఒక నిదర్శనం అని వెల్లడించారు. ఈ సందర్భంగా భారత సైన్యానికి వందనం అని పేర్కొన్నారు. కశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లాలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయలో ఉగ్రమూకల విచక్షణ రహిత కాల్పులతో పహల్గాంలో అన్యాయంగా ఎంతో మంది భారతీయ స్త్రీల నుదటన సింధూరం లేకుండా చేసిన బాధిత పర్యాటకుల ఆత్మలకు ఈ దాడితో శాంతి చేకూరుతుందని



ఆశిస్తున్నానని తెలిపారు. ఈ దాడి పర్యాటకులపై కాదు, భారత్ పై జరిగిన దాడిగా భావిస్తున్నామన్నారు.. అమాయకులైన పర్యాటకులను బలిగొన్న ఘటన హృదయ విదారకమైనదని, దేశ సమగ్రతకు, ఐక్యతకు చిచ్చుపెట్టాలని చూస్తే సహించబోమని తెలిపారు. చేసిన పాపానికి పాకిస్థాన్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు..యావత్ భారతదేశం ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండించాల్సిన సమయం ఇదని... భారత సైన్యానికి అండగా నిలవాల్సిన తరుణమని పిలుపునిచ్చారు... భారతదేశ ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నంచేయలేదని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని సూచించారు.. అందరూ ఏకతాటిపై నిలిచి ఉగ్రవాదాన్ని తిప్పికొట్టాలని, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుందాం.. ఉగ్రవాదుల దాడుల నుంచి దేశ పౌరులను రక్షించుకుందామని పిలుపునిచ్చారు... భారత్ మాతా కీ జై... జై జవాన్ అని మంత్రి దుర్గేష్ నినదించారు.

## మల్కాపురం సర్పంచ్ అంభోజి పుల్లారావు ఆకస్మిక మృతి.



**జగ్గయ్యపేట మే 7 (వార్తప్రభ)** మండలంలోని మల్కాపురం గ్రామ సర్పంచ్ అంభోజి పుల్లారావు ( జాన్ ) (45) బుధవారం హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. గత 6 రోజుల క్రితం అనారోగ్యంతో హైదరాబాదులో నిమ్స్ హాస్పటల్ లో చేరిన పుల్లారావు బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. గత 2021 సంవత్సరంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా పుల్లారావు భార్య అంభోజీ మణి గెలుపొందారు. సర్పంచ్ గా గెలిచిన సంవత్సరంలోపే అనారోగ్యంతో తన భార్య మృతి చెందారు. ఆ తర్వాత మణి భర్త అంభోజి పుల్లారావు ( జాన్ ) గ్రామ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న అనాతి కాలంలోనే ఇలా జాన్ మృతి చెందడం పట్ల గ్రామస్తులు, బంధువులు, మిత్రులు విచారం వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్ని హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ నుండి మల్కాపురం గ్రామానికి తరలిస్తున్నారు. మృతుడు జాన్ కు తల్లి, ఇద్దరు కుమారులు కలరు.

# టేకులపల్లి మండలంలో 90 ఎకరాలకు ఎల్టీఆర్ కేసు

**గిరిజనేతరులతో రాజీ కోసం రంగంలోకి దిగిన గిరిజన ప్రజా ప్రతినిధులు?**
**ఎల్టీఆర్ కేసు రాజీ పడాలి లేదంటే మీ అంతు చూస్తామంటు బెదిరింపులు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 7:(వార్తాప్రభ ప్రతినిధి) టేకులపల్లి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని కొప్పురాయి రెవెన్యూ గ్రామం ఒక మారుమూల ఏజెన్సీ ప్రాంతం. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని అనేక ఏజెన్సీ గ్రామాలలాగే కొప్పురాయి ప్రాంతం కూడా నేతల దయా దాక్షిణ్యాల కోసం ఎదురు చూస్తున్నది. ఎన్నికలప్పుడు తప్ప అధికారులు, నాయకులు దృష్టి పెట్టని ఆదివాసి ప్రాంతాల్లో ఒకటి. ఈ ప్రాంతంలోకి ఎనబయ్యో దశకంలో ఆంధ్రకు చెందిన గుంటూరు ప్రాంతం నుండి అగ్ర వర్ణానికి చెందిన వారు వలస వచ్చారు. అమాయక ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వందల ఎకరాల రెవెన్యూ భూములను వారి కబంధ హస్తాల్లోకి తీసుకున్నారు. అడిగేవారు లేకపోవడంతో మరో అగ్ర వర్ణానికి చెందిన కుటుంబాలను కూడా కొప్పురాయి ఏజెన్సీ ప్రాంతానికి ఆహ్వానించి ఇప్పటి వరకూ సుమారు నాలుగు వందల ఎకరాల వ్యవసాయ భూములను గిరిజన చట్టాలను ఉల్లంఘించి తమ స్వాధీనంలోకి తెచ్చుకున్నారు. తరతరాలుగా ఈ ప్రాంతంలోనే పుట్టి పెరిగిన ఆదివాసీలకు పట్టుమని ఐదెకరాలకు కూడా పట్టాలు లేకుండా జీవిస్తుండగా ఎనభయ్యో దశకంలో వలస వచ్చిన రెండు అగ్రవర్ణ కుటుంబాలకు వారితో పాటు వచ్చిన వారి బంధువర్గాలకు ఒక్కొక్కళ్ళకు ఇరవై ఎకరాలకు పట్టాలు కలిగి ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. రెవెన్యూ అధికారుల సహాయంతో ఆదివాసీ చట్టాలకు తూట్లు పొడిచి పట్టాలు పొందడమే కాకుండా అక్కడే పుట్టిపెరిగిన గిరిజనులు అడవికి వెళ్లే దారులను సైతం మూసి ఆదివాసీలపై దౌర్జనానికి దిగుతున్నారు. మామిడి, జామాయిల్ సాగు చేస్తూ కోట్ల రూపాయలు గడిస్తున్నారు. వారి స్వాధీనంలో ఉన్న భూములలో నుండి ఆదివాసీలు నడవడానికి కూడా అనుమతించని అరాచక భూస్వామ్య వ్యవస్థ కొప్పురాయి రెవెన్యూ ప్రాంతంలో వెళ్ళూనుకుంది. గిరిజనులకు చెందవలసిన వందల ఎకరాలను ఆక్రమించుకుంటూ వారిపైనే దౌర్జన్యాలకు దిగుతున్న అగ్ర వర్ణ గిరిజనేతరులపై ఆదివాసులు కన్నెర్ర చేశారు. కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయంలో ఎల్టీఆర్ కేసు నమోదు చేయాలని పదకొండు కుటుంబాలపై ఫిర్యాదు చేయడంతో అందరికీ నోటీసులు వచ్చాయి. దీంతో బెంబేలెత్తిన గిరిజనేతరులు రాజీ ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ అన్యాయపు రాజీ ప్రయత్నంలో గిరిజన ప్రజా ప్రతినిధులు, ఆదివాసి కుల పెద్దలే ప్రముఖ పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం.

**రాజీ పడాలని ఒత్తిడిచేస్తున్నారు: ఎల్టీఆర్ ఫిర్యాదు దారులు** ఈ కేసును వాపస్ తీసుకోకపోతే గ్రామంలో కొంతమంది అధికార పార్టీకి చెందిన మా గిరిజనులను మా పైకి ఉసుకొలిపి మమ్మలను గ్రామ బహిష్కరణ చేస్తామని అంటున్నారని కన్నీరు మున్నీరు అయ్యారు. భారత రాజ్యాంగంలో గిరిజనలకు కల్పించిన హక్కులు, చట్టాలను రక్షించాల్సిన అధికార పార్టీ నాయకులే ఈ గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ ఎల్టీఆర్ కేసు పెట్టిన గిరిజనులను భయపెడుతూ వందలాది ఎకరాలు ఆక్రమించుకున్న గిరిజనేతరులకు గిరిజననాయకులే వత్తాసు పలకటం తగదన్నారు. ఇది జాతి ద్రోహం అని, తల్లి పాలు తాగి రొమ్ము గుద్దడం అంటే ఇదే అన్నారు. గిరిజన చట్టాలపై పోరాటం చేస్తున్న మాకు వీరి వల్ల ప్రాణహాని ఉందని తెలిసి కూడా పోరాడుతున్నామని ఇది కేవలం భూపోరాటమే కాదని గిరిజనుల ఆత్మగౌరవానికి సంబంధించిన పోరాటమని ఇందులో తమ ప్రాణాలు సైతం పణంగా పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. గిరిజన సంఘాలు, మేధావులు మీడియా గిరిజనులకు అండగా ఉండాలని కోరారు.

## వివాహ మహోత్సవ శుభాకాంక్షలు



**కూకట్ పల్లి, మే7(వార్తాప్రభ):**జగద్గిరిగుట్ట బిజెపి పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు గండి రాజు యాదవ్ వివాహ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.అనంతరం కూకట్ పల్లి డివిజన్ బిజెపి పార్టీ పార్ట్ 1 డివిజన్ అధ్యక్షులు బాలు యాదవ్ మంగళవారం వారి కార్యాలయంలో రాజు యాదవ్ కు శాలువాతో సన్మానం చేసి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బాలు యాదవ్ మాట్లాడుతూ ఇలాంటి వివాహ మహోత్సవ వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ యాదవ్,వెంకట యాదవ్,పవన్ యాదవ్,శ్రీశైలం యాదవ్ తదితరులు రాజు యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ లో పనిచేస్తున్న ముగ్గురు కార్మికులు ప్రమాదవశత్తు మృతి చెందారు.



**జవహర్ నగర్, మే,07:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనీ డంపింగ్ యార్డ్ లో ప్రమాదం జరిగింది. బుధవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో డంపింగ్ యార్డ్ లో గల పవర్ ప్రాజెక్టు ఫేస్ టు చిమ్ని లో ముగ్గురు కార్మికులు పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు లిఫ్ట్ తెగి అందులో పనిచేస్తున్న ముగ్గురు కార్మికులు సురేష్ సర్కార్ వయసు 21 సంవత్సరాలు, మరియు ప్రకాష్ మండల్ వయసు 24 సంవత్సరాలు, మరియు అమిత్రాయ్ వయసు 20 సంవత్సరాలు, ప్రమాదవశాత్తు లిఫ్ట్ తెగి కిందపడి గాయపడగా వెంటనే ముగ్గురిని ఈసీఎల్ లో గల శ్రీకర ఆసుపత్రికి తరలించగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు కార్మికులు మృతి చెందారు. వీరంతా ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారనీ గుర్తించారు. జవహర్ నగర్ పోలీసులు మృతుని బంధువుల నుండి వివరాలు తీసుకుని ఫిర్యాదు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి





**వత్సవాయి మే 7 (వార్తప్రభ)** మండలం లోని భీమవరం గ్రామంలో భార్యాభర్తల మధ్య జరిగిన వివాదంలో పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. చందర్లపాడు మండలం వెలది కొత్తపాలెం గ్రామానికి చెందిన మార్కపూడి సురేష్ కు వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన కళ్యాణి కి వివాహం జరిగినది.వీరిద్దరి మధ్య కుటుంబ కలహాల నేపథ్యంలో కళ్యాణి భీమవరం గ్రామంలో తన తల్లి ఇంటి వద్ద గత నెల రోజులుగా ఉంటున్న భార్యను తీసుకువెళ్లడానికి మంగళవారం సాయంత్రం భీమవరం గ్రామానికి చేరుకున్న సురేష్ భార్యాభర్తల ఇద్దరి మధ్య జరిగిన వాగ్వాదంతో వెంటనే పురుగు ముందు త్రాగగా, స్థానికులు జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించిన డాక్టర్లు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న వత్సవాయి పోలీసులు

## శంకర్ విలాస్ సెంటర్‌లో ఆర్వోబీకి శంకుస్థాపన



**గుంటూరు:మే 7:(వార్తాప్రభ ప్రతినిధి)** నూతన హంగులతో గుంటూరులో శంకర్ విలాస్ సెంటర్ లో వంతెన (రైల్వే ఓవర్ బ్రిడ్జి) నిర్మాణానికి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి కందుల దుర్గేష్ శంకుస్థాపన చేశారు. ప్రజల దశాబ్దాల అవసరాన్ని గుర్తించి అందుకు బాటలు వేసిన కూటమి ప్రభుత్వానికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. గుంటూరు జిల్లా అభివృద్ధిలో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, స్థానిక శాసనసభ్యుల భాగస్వామ్యాన్ని మంత్రి దుర్గేష్ అభినందించారు. దేశ సమైక్యత కోసం, రాష్ట్ర అభివృద్ధికి పునరంకితమవుదామని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చొరవతో గుంటూరు ప్రజల చిరకాల వాంఛ నెరవేరడం, ప్రస్తుతం తాను గుంటూరు ఇంచార్జి మంత్రిగా ఉన్న సమయంలో ఇలాంటి అభివృద్ధి కార్యక్రమం జరగడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. దీర్ఘకాలిక ప్రయోజనాల నేపథ్యంలో నిర్మించిన శంకర్ విలాస్ బ్రిడ్జికి సహకరించిన బాధితులకు ప్రత్యామ్నాయం చూపించాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. బాధితుల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా అవకాశం కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు గళ్ళా మాధవి, తెనాలి శ్రావణ్ కుమార్, బుర్ల రామాంజనేయులు, గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ బ్రాండ్ ఇమేజ్ టైటిల్ ఎంపికకు కమిటీ నియామకం

**- ఔత్సాహికులు ఈ నెల 10వ తేదీలోగా ఎంట్రీలు పంపండి - విజేతకు ఆకర్షణీయ నగదు బహుమతితో పాటు సముచిత గౌరవం - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ, మే 7:(వార్తాప్రభ ప్రతినిధి)**అమరావతి నిర్మాణ పనులు పునఃప్రారంభమైన శుభతరుణంలో, రాజధానికి గేట్‌వే నగరమైన విజయవాడకు గుర్తింపు తెచ్చేందుకు నిర్వహిస్తున్న బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందని, టైటిల్, ట్యాగ్‌లైన్ ఎంపికకు ప్రత్యేకంగా కమిటీ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. చివరి అవకాశంగా ఔత్సాహికులు మే 10 వరకు తమ బ్రాండ్ టైటిల్, ట్యాగ్‌లైన్ ఎంట్రీలను Brandvjacomp.collectorntrdist@gmail.com మెయిల్ ఐడీకి పంపాలని కలెక్టర్ కోరారు. ఔత్సాహికులు వారి పేరు, చిరునామా, మొబైల్ నంబరును కూడా తెలియజేయాలన్నారు. విజయవాడ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా సరైన బ్రాండ్ నేమ్, ట్యాగ్ లైన్‌ను సూచించి, ఎంపికైన వారికి నగరంలో సముచిత గుర్తింపు లభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి గౌరవాన్ని సొంతం చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఔత్సాహికులు ఎంట్రీలు పంపాలని కోరారు.విజయవాడ భౌగోళిక, చారిత్రక, సాంస్కృతిక ఔన్నత్యాన్ని చాటిచెప్పేలా, నగరానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చి దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించే ఉద్దేశంతో బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా టైటిల్, ట్యాగ్‌లైన్‌లను సూచించాలని ఔత్సాహికుల నుంచి ఎంట్రీలను ఈ-మెయిల్ ద్వారా పంపాలని కోరగా ఇప్పటివరకు 250కు పైగా ఎంట్రీల ద్వారా అద్భుతమైన టైటిళ్లను, ట్యాగ్‌లైన్లను ఔత్సాహికులు సూచించారన్నారు. మే 10 వరకు వచ్చిన ఎంట్రీలను క్షుణ్నంగా పరిశీలించి, బ్రాండ్ ఇమేజ్ టైటిల్‌ను ఎంపిక చేసేందుకు ప్రత్యేక కమిటీని నియమించామన్నారు. కమిటీలో విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఛైర్మన్‌గా, జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి సభ్య కన్వీనర్‌గా ఆంధ్రప్రదేశ్ హోటళ్ల అసోసియేషన్, ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ప్రతినిధులతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా టూరిజం అధికారి, ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్‌లను సభ్యులుగా నియమించినట్లు వివరించారు. పోటీలో విజేతకు ఆకర్షణీయ నగదు బహుమతులను అందించి, సత్కరించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## మహిళా సాధికారిత లక్ష్యంగా కుట్టు శిక్షణా కార్యక్రమం

- టెండర్ల ఖరారు ప్రక్రియ, ఏజన్సీల ఎంపిక ఎంతో పారదర్శకంగా జరిగింది
- నిర్ణీత లక్ష్యాన్ని మించి కుట్టు శిక్షణకు మహిళల నుండి అనూహ్య స్పందన
- రాష్ట్ర బి.సి.,ఇ.డబ్ల్యు.ఎస్. సంక్షేమం, చేనేత మరియు టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి ఎస్.సవిత



**అమరావతి, మే 7:(వార్తాప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలోని బడుగు, బలహీన మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన మహిళల సాధికారిత లక్ష్యంగా కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతున్నదని రాష్ట్ర బి.సి., ఇ.డబ్ల్యు.ఎస్. సంక్షేమం, చేనేత మరియు టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబరులో పాత్రికేయులతో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి, అభ్యున్నతికి పలు కార్యక్రమాలను అమలు చేయడం జరుగుచున్నదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బి.సి. సంక్షేమానికై ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.48 వేల కోట్ల బడ్జెట్ ను కేటాయించడం జరిగిందన్నారు. అదే విధంగా మహిళా సాధికారతకై పెద్ద ఎత్తున కుట్టు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ఈ కార్యక్రమానికి మహిళల నుండి అనూహ్యమైన స్పందన వస్తున్నదన్నారు. దాదాపు 1,02,800 మందికి కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని అందజేయాలని లక్ష్యంగా నిర్దేశించుకోగా, ఇప్పటికే దాదాపు 3.36 లక్షల మంది కుట్టు శిక్షణ పొందేందుకు తమ పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 720 కేంద్రాల్లో కుట్టు శిక్షణా కార్యక్రమాలను అందజేయడం జరుగుచున్నదన్నారు. ఎంతో పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటే ప్రతి పక్షపార్టీ నాయకులు విమర్శించడం సమంజసం కాదన్నారు. . ఎంతో పారదర్శకంగా నిర్వహించిన ఈ టెండర్ ప్రక్రియలో అర్హత సాధించిన ఎల్.1, ఎల్.2 మరియు ఎల్.3 బిడ్డర్ లను ఎంప్యానెల్మెంట్ చేయడమైందన్నారు. నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారు ఒక గంట శిక్షణ ప్రక్రియకు రూ 49/- లు నిర్ణయించగా 360 గంటల శిక్షణకు గాను 17,640/- లు కాగా, ఎంపిక చేయబడిన సంస్థలకు రూ.15,599/- గా నిర్ణయించడమైందన్నారు. టెండర్ ప్రక్రియకు ముందు ప్రభుత్వం ఆమోదించబడిన యూనిట్ విలువ రూ.25,000/- లు అయినప్పటికీ, టెండర్ ప్రక్రియ పూర్తికాబడిన తదుపరి L1 రేటు ప్రకారం ట్రైనింగ్ ఖర్చులు మరియు ISI ప్రామాణికం కలిగిన నాణ్యమైన కుట్టు మిషను (రెండు సంవత్సరముల వారంటీతో) వెరసి ఒక్కొకరికి రూ.21,798/- చొప్పున రాష్ట్ర స్థాయి టెండర్ కమిటీ ఆమోదించడమైందన్నారు. శిక్షణ కార్యక్రమము నిర్వహణ విషయములో APCFSS వారి సహకారముతో ఆధార్ బేస్డ్ ఫేషియల్ రెకగ్నిషన్ సాఫ్ట్వేర్ ద్వారా ప్రతిరోజు శిక్షణ ప్రారంభ సమయము మరియు శిక్షణ ముగింపు సమయము నందు రెండు పర్యాయాలు అటిండెన్సు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. కుట్టు మిషన్లను శిక్షణా కార్యక్రమము పూర్తి అయిన పిదప 75 % హాజరు సాధించిన మహిళల కు మాత్రమే కుట్టు మిషన్లను అందజేయడం జరుగుచున్నదన్నారు. రాష్ట్ర వెనుకబడిన వర్గాల సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి శిక్షణ కేంద్రములో శిక్షణ పొందే వారికి అవసరమైన టేపు, కత్తెర, స్కేల్ తదితర ఉపకరణములను సంబందిత స్కిల్ ట్రైనింగ్ పార్టనర్ ద్వారా అందజేయడం జరుగుచున్నదన్నారు. అద్దె భవనాలకు చెల్లించవలసిన అద్దెను కూడా శిక్షణ భాగస్వామ్యులు చెల్లిస్తున్నారన్నారు. SEEDAP, APITCO, దీనదయాల్ గ్రామీణ కౌశల యోజన సంస్థలు కూడా వివిధ ప్రయివేటు శిక్షణా భాగస్వాముల ద్వారానే కుట్టు శిక్షణను ఇవ్వడం జరుగుచున్నదన్నారు. రాష్ట్ర వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డా.ఎ.మల్లికార్జున మాట్లాడుతూ కుట్టు శిక్షణ కార్యక్రమములో మోబిలైజేషన్ అడ్వాన్సు చెల్లించడం లేదన్నారు. శిక్షణ కార్యక్రమము ప్రారంభ మైన 10 రోజుల తర్వాత 75% అటెండెన్స్ ఉన్న అభ్యర్థులకు సంబందించి శిక్షణ రుసుమును 35 %, 30 రోజుల శిక్షణ అనంతరము 75% అటెండెన్స్ ఉన్న అభ్యర్థుల తాలూకు 35% రుసుము చెల్లించుట జరుగుచున్నదన్నారు. శిక్షణ కార్యక్రమము పూర్తిగా ముగిసిన తదుపరి, లబ్దిదారులకు కుట్టు మిషన్లను పంపిణీ చేయడం జరుగుచున్నదన్నారు. సంబందిత బిల్లులను అధికారుల ధృవీకరణ తదుపరి మిగిలిన సొమ్మును చెల్లించడం జరుగుచున్నదని ఆయన తెలిపారు.

## దెబ్బకి దెబ్బ తీసిన భారత సైనికులకు నా సెల్యూట్ - ఆళ్ళ మురళి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 7:(వార్తాప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం, బుధవారం భారత ఆర్మీ అమలు చేసిన ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్‌లో ఉన్న 9 ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేయడం భారత ప్రజలందరికీ గర్వకారణమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి అన్నారు. దేశాన్ని కాపాడేందుకు ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న మన భారత ఆర్మీ జవాన్లకు ఆయన హృదయ పూర్వక అభినందనలు తెలిపి వారికి ఘనంగా సెల్యూట్ తెలిపారు. మన దేశ ఆర్మీ తలుచుకుంటే పాకిస్తాన్‌ను చీమల మాదిరిగా నలిపేయగలదన్న విషయాన్ని ఈ ఆపరేషన్ ద్వారా దేశ శత్రువులకు స్పష్టమైన సందేశం ఇచ్చిందన్నారు. ఏనాడు అనవసరంగా భారతదేశం వేరే దేశాలపైకి దాడి చేయలేదని అదే సమయంలో మన దేశంలో అమాయకుల పట్ల ముష్కరులు చేసే దాడులకు ధీటైన సమాధానం ఇవ్వడంలో వెనుకడుగు వేయదన్నారు. భారతదేశం మౌనంగా ఉందంటే అది బలహీనత కాదని మన సహనమన్నారు. పహల్గాం లాంటి ఘటనలు మళ్లీ తలెత్తే పరిస్థితి వస్తే, ఈసారి భారతదేశ ఆర్మీ చేతిలో పాకిస్తాన్ బలి అవ్వక తప్పదన్నారు. పాకిస్తాన్‌లో ఉన్న ఉగ్రవాద శిబిరాలకు ఇది గట్టి హెచ్చరిక అన్నారు.

## వీర జవాన్లకు సెల్యూట్

- సింధూరతో తిరిగి వీరత్వాన్ని నింపిన వీర జవాన్లు
- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



**అమరావతి మే 7:(వార్తాప్రభ ప్రతినిధి)** : పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారం తీర్చుకోవాలన్న యావత్ భారత దేశ ప్రజల కోరికను భారత సైన్యం నెరవేర్చిందని భారత సైనికులకు సెల్యూట్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. అమరావతిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాక్ లో బుధవారం తెల్లవారుజామున ఉగ్ర శిబిరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేయడంతో దేశవ్యాప్తంగా ప్రజలు వీర జవాన్లకు అభినందిస్తూ జాతీయ జెండాలతో సెల్యూట్ చేస్తూ నినాదాలు చేశారు. దేశంలోని ప్రతి ఒక్కరు ఈ దాడులకు బదులు తీర్చుకునే భావన దేశవ్యాప్తంగా ఆనందంతో ఉన్నారని ఆయన అన్నారు. ఉగ్రవాతాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ పై దాడులు చేయాలని భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని దేశ ప్రజలంతా హర్షిస్తున్నారని ఆయన తెలిపారు. సాయుధ దళాలకు ఎప్పుడు అండగా ప్రభుత్వాలు ఉంటాయని జమ్మూ కాశ్మీర్ పహల్గాం ఉగ్రవాద దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. అమాయకులైన పర్యటకులపై ఉగ్రవాదులు దాడి చేసి ప్రాణాలు తీయడం అమానుషమని ఆయన అన్నారు. ఆపరేషన్ సింధూర్ ఉగ్రవాదుల స్థావరాలపై భారత సైనికులు చేసిన దాడులను అందరూ భారత సైనికులను అభినందిస్తున్నారని ఆయన తెలిపారు. ఆపరేషన్ సింధూరపై భారత ప్రజలంతా స్పందిస్తున్నారని ఆయన తెలిపారు. మితిమీరిన సహనంతో చేతులు కట్టేసిన సమస్త భారతానికి ఆపరేషన్ సింధూరతో తిరిగి వీరత్వాన్ని నింపిన త్రివిధ దళపతులకు దేశ ప్రజలంతా జై జైలు పరుగుతున్నారని ఉగ్రవాద స్థావరాలపై సైన్యం దాడులు చేయటము గర్వంగా ఉందని పాతర్ల రమేష్ తెలిపారు.

# కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో పరీక్షా ఫలితాలు

● మన పిల్లలు మట్టిలో మాణిక్యాలు ● నీట్ లో ఉచిత కోచింగ్ సెంటర్లను ఈ ఏడాది నుంచి 10 కి పెంచుతాం ● విద్యార్థుల ఉత్తమ ప్రతిభకు గుర్తింపే నగదు పురస్కారాలు ● విజయాలు తమవే అని నిరూపించిన గిరిజన విద్యార్థులు ● మంత్రులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, గుమ్మిడి సంధ్యారాణి





**విజయవాడ,మే 7 (వార్తాప్రభ) :** విద్యార్థుల ప్రతిభకు పట్టం కట్టి వారిలో స్ఫూర్తి నింపేందుకు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపడుతున్నామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం ఏర్పాటు చేసిన పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన సాంఘిక సంక్షేమ, గిరిజన గురుకులాలు, వసతి గృహాల విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించే కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, గిరిజన సంక్షేమం మరియు స్త్రీ & శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన సాంఘిక సంక్షేమ, గిరిజన గురుకులాలు, వసతి గృహాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలు నగదు ప్రోత్సాహకాలు అందించటం ఇదే తొలిసారన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఫలితాలు రావలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం అన్నారు. పేద విద్యార్థుల పట్ల ముఖ్యమంత్రి, మరియు మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేశ్ లు పత్యేక శ్రద్ధ తీసుకుని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మతులు, తదిర మౌలిక ఏర్పాట్లు కొరకు రూ. 143 కోట్లు ఖర్చుచేసామన్నారు. నీట్ లో ఉచిత కోచింగ్ సెంటర్లను ఈ ఏడాది నుంచి 10 కి పెంచుతున్నామన్నారు. తద్వారా ఎక్కువ మంది ఐఐటీ, నీట్ తదితర విద్యా సంస్థల్లో ఎక్కువ సీట్లు దక్కే అవకాశం ఉందన్నారు. ప్రతిభ ఎవరి సొంతం కాదని, సాంఘిక సంక్షేమ, గిరిజన గురుకులాలు, వసతి గృహాల విద్యార్థుల వల్ల ఆయా సంస్థలకు మంచి పేరు వచ్చిందన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకాన్ని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. సీనియర్ ఇంటర్ లో 94 శాతం మార్కులు రావడం విద్యార్థుల, అధ్యాపకులు కృషికి నిదర్శనమన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు రెండు నెలలకు ఒకసారి కాస్మోటిక్ కిట్స్, నాణ్యమైన బియ్యంతో భోజనం అందిస్తామన్నారు. గురుకులాల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్యుల్ని నియమిస్తామన్నారు. సంరక్షకులు లేని విద్యార్థులకు వేసవి సెలవుల్లోనూ హాస్టళ్లలో వసతి కల్పిస్తున్నామన్నారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపట్ల టీచర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వచ్చే ఏడాది గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా అధ్యాపకులు కృషి చేయాలన్నారు. విద్య ఆవశ్యకతను గుర్తించి మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు గురుకుల విద్యా వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిది ద్దాల్సిన ఆవశ్యకత మనందరి పైన ఉందన్నారు. ఈ అవకాశాలను ఉపయోగించుకుని ఉన్నత స్థితికి చేరుకోవాలని మంత్రి తెలిపారు. గిరిజన సంక్షేమం మరియు మహిళా & శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు వర్ధంతి రోజున గిరిజన విద్యార్థులకు అవార్డులు ఇవ్వడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 315 మంది పదవ తరగతి, ఇంటర్మీడియెట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెమొంటో, సర్టిఫికెట్స్ అందించటం జరిగిందన్నారు. ఇందులో 34 మంది మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలను అందించామన్నారు. ప్రతిభకు పట్టం కట్టే విధంగా మెరిట్ విద్యార్థులకు నగర పురస్కారం అందించడం జరిగిందన్నారు. మొదటి ప్రైజ్ 20,000 ల నగదు బహుమతి, రెండో ప్రైజ్ రూ. 15,000 ల నగదు బహుమతి, మూడో ప్రైజ్ రూ. 10,000 ల నగదు బహుమతి అందించడం జరిగిందన్నారు. అదే విధంగా ఉత్తమ సేవలు అందించిన సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖలకు చెందిన 36 మంది ఉద్యోగులు, టీచర్స్ ను మంత్రులు సత్కరించడం జరిగింది. గిరిజన విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా తన ప్రతిభను చాటుతూ, అత్యుత్తమ ఫలితాలను సాధించడం ఎంతో గర్వకారణమన్నారు. విద్యకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం అందిస్తున్న మౌలిక వసతులు, ఆర్థిక సహాయంతో గిరిజన విద్యార్థులు నూతన శిఖరాలను అధిరోహిస్తున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గురుకుల పాఠశాలల స్థాపనకు శ్రీకారం చుట్టారన్నారు. ఆయనే తొలిసారిగా గురుకుల పాఠశాలల అభివృద్ధికి పునాది వేశారన్నారు. గిరిజన పిల్లల భవిష్యత్తును వెలుగులోకి తేవాలన్న సంకల్పంతో ఆయా విద్యా సంస్థలకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గిరిజన విద్యాభివృద్ధికి మరింత ఊతం ఇస్తూ ముందుకు తీసుకెళ్తున్నారు. సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ఆధునిక భవనాల నిర్మాణం, డిజిటల్ విద్యా సదుపాయాల కల్పన వంటి కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 551 ఆశ్రమ పాఠశాలలు, 1958 గిరిజన ప్రాథమిక పాఠశాలలు, 199 రెసిడెన్షియల్ పాఠశాలల్లో 2,36,410 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. విద్యార్థులకు కాస్మెటిక్స్, బెడ్డింగ్ మెటీరియల్, ప్లేట్, గ్లాస్, స్టేషనరీ లాంటి అన్ని వస్తువులు ప్రభుత్వమే అందజేస్తుందన్నారు. 1,25,976 మంది విద్యార్థులు పోస్టు మెట్రిక్ స్కాలర్షిప్ పొందుతుండగా, ఈ సంవత్సరానికి ట్యూషన్ ఫీజు రీయింబర్స్ మెంట్ కింద రూ. 81.29 కోట్లు, మెయింట్ నెన్స్ ఫీజు కింద రూ. 7.75 కోట్లు విద్యార్థుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఈ ఏడాది పదవ తరగతి పరీక్షల్లో ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల్లో 6,722 మంది, గురుకులాల్లో 3,766 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో 44, గురుకులాల్లో 12 పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత నమోదు చేశాయన్నారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షకు 4,317 మంది హాజరైతే 3,958 మంది ఉత్తీర్ణత సాధించారని, గురుకులాల్లో ఉత్తీర్ణత శాతం 91% కాగా ఇది రాష్ట్ర సగటు 83% కంటే అధికమన్నారు. ఐఐటీ, నీట్ వంటి అత్యున్నత స్థాయి విద్యా సంస్థల్లో ప్రవేశాల కోసం ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం 93 మంది విద్యార్థుల్లో 81 మంది ఐఐటీ అడ్వాన్స్ కు అర్హత సాధించగా, 25 మంది ఐఐటీ, 50 మంది నీట్ లలో ప్రవేశం పొందే అవకాశాలున్నాయన్నారు. ఇది మన గిరిజన విద్యార్థుల ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. సాంఘిక సంక్షేమం మరియు గిరిజన సంక్షేమ శాఖ ల ముఖ్య కార్యదర్శి ఎంఎం నాయక్ మాట్లాడుతూ ప్రతిభ గల విద్యార్థులను సన్మానించటం చాలా సంతోషంగా ఉంటుందన్నారు. విద్యార్థులకు ఈ వయస్సులో వచ్చిన అవార్డులు జీవితాంతం గుర్తుంటాయన్నారు. విద్యతో పాటు విద్యార్థులు వినయం, తమ కెరియర్ ను కొనసాగించాలన్నారు. విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి వెళ్లేలా ఈ పురస్కారం అనునిత్యం గుర్తు చేస్తాయన్నారు. గిరిజన సమాజాన్ని వెలుగులోకి తీసుకొచ్చే సాధనం విద్యే అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయ, మౌలిక వసతులతో ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని సాధించగలడని మేము నమ్ముతున్నామన్నారు. ఈ విజయాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఎంఎం నాయక్ తెలిపారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి వి. ప్రసన్న వెంకటేష్, సంచాలకులు లావణ్య వేణి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి జి. గౌతమి, సంచాలకులు ఎస్. భార్గవి, విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు, వార్డెన్లు, తదితరలు పాల్గొన్నారు.

## టిడిపి సంస్థగత కమిటీల ఏర్పాటుకు స్వీకారం

**-టిడిపి తిరువూరు నియోజకవర్గ అబ్జర్వర్ ఎస్ శ్రీనివాసరావు**



**విస్సన్నపేట,మే 7 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సంస్థాగత కమిటీల కొరకు తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ ఎస్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది. సానుకూల వాతావరణం ప్రస్తుతం ఉన్నదని టిడిపి పార్టీ ప్రతిష్టను పెంచేందుకు సమిష్టిగా పనిచేసేందుకు అందరూ సిద్ధంగా ఉన్నామని రాబోయే కాలంలో మరిన్ని విజయాలు సాధించేందుకు ఒకే గొడుగు కింద ఉండేందుకు పార్టీ ఆదేశాలను శిరసా వహించేందుకు ఏకాభిప్రాయ సాధనే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా మండల గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతకు మజ్జిగతో ఉపశమనం : డాక్టర్ చప్పిడి



**కాకినాడ,మే 7 (వార్తాప్రభ) :** ఎండ తీవ్రతకు మజ్జిగ మంచి ఉపశమనాన్ని ఇస్తుందని బాటసారులకు మజ్జిగ పంపిణీ ఎంతో మేలు కలుగుతుందని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫాస్ట్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. గాంధీనగర్ ఒంటిమామిడి సెంటర్లో రత్న మెడికల్స్ వార్షికోత్సవం సందర్భంగా స్వాతి హెల్పింగ్ హాండ్స్ కోశాధికారి కొత్త శ్రీరాములు ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ కార్యక్రమం జరిగింది. 100 లీటర్ల పెరుగును మజ్జిగ చేసి రుచికరంగా దాహార్తులకు అందజేసారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ తమ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఇంకా ముందు ముందు మంచి కార్యక్రమాలు చేయడానికి ప్రయత్నిస్తామని చెప్పారు. కార్యక్రమంలో శ్యామల, అల్లై కిరణ్ కుమార్ ,సతీష్ ,భవాని సరళ ,ధూళి శ్రీనివాసరావు,భవాని స్వీట్స్ బాబి తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

## దేశ విదేశాల్లో వున్న శనగపాటి వంశజుల ఆత్మీయ కలయిక



**పెనుగంచిప్రోలు, మే 7 (వార్తాప్రభ) :** శ్రీమద్ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, వారి ఆరాధన రోజున, శనగపాటి వంశజుల పురిటి గడ్డ అయిన శనగపాడు గ్రామం నందు దేశ ,విదేశాల్లో వున్న వంశజుల ఆత్మీయ కలయిక స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయము నందు బుధవారం జరిగినది. ఈ కార్యక్రమానికి శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి మఠము , కంది మల్లయ్య పల్లి నుండి బ్రహ్మశ్రీ నొస్సం వీరభద్ర స్వామి వార్లు విశిష్ట అతిధిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఇటువంటివి రాబోయే తరాలకు మార్గదర్శ కంగా ఉండి , కొనసాగుతుంది. తరువాత ఆత్మీయ వంశజుల పురిటి గడ్డ లోని కలయిక గుర్తుగా శ్రీ రమేష్ సహకారంతో శిలా శాసనం ప్రతిష్ట చేయటం జరిగినది. దీనికి విశ్రాంత పురాతత్వ వేత్త,వంశ వృక్ష రచనా ప్రవీణ డా శ్రీ శనగపాటి బ్రహ్మానందం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్య నిర్వాహకులైన శ్రీ బ్రహ్మానందం , శ్రీ చంద్రశేఖర్ బాబులచే సమర్పించబడిన శ్రీమద్ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, శ్రీ గోవిందమాంబ , మాతా ఈశ్వరీదేవి నూతన పంచ లోహ ఉత్సవ మూర్తుల ఆవిష్కరణ , మరియు 332 వ ఆరాధన కార్యక్రమం కన్నుల పండుగగా జరిగినది. తదుపరి వంశ ప్రముఖులకు సన్మాన పరిచయ కార్యక్రమం శ్రీ వి లింగం అన్న ప్రసాద వితరణ జరిగినది. వేల్పూరి శ్రీనివాసరావు, బ్రహ్మశ్రీ శనగపాటి వీరేశ లింగాచారి ఏర్పాటు చేయట మైనది..

## పిల్లలకు శుభ్రత గురించి ఆటలు, పాటలు, కోలాటాలలో శిక్షణ



**పెనుగంచిప్రోలు,మే 7 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ చిల్లకల్లు సిడిపివో లక్ష్మీ భార్గవి ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు గ్రామపంచాయతీ ఆవరణలో కిశోరే వికాసం ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 11 టు 18 సంవత్సరాల పిల్లలకు వ్యక్తిగత శుభ్రత గురించి మరియు వాళ్ళకి ఆటలు,పాటలు,కోలాటాలు నేర్పించడం జరిగింది. ఇందులో భాగంగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి మరియు ఈవో శ్యామ్ కుమార్, ఏఎన్ఎం కృష్ణవేణి, ఎమ్మెస్ కే సరితలు మాట్లాడుతూ పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు, తల్లులు మొదలైన వారు పాల్గొన్నారు.

## శిక్షణ పేరుతో బీసీలకు టెండర్ పెట్టిన కూటమి ప్రభుత్వం

● టెండర్ల పేరుతో 245 కోట్ల భారీ స్కాం ● జమ్మలమడక నాగమణి




**విజయవాడ.మే 7 (వార్తాప్రభ) :** బీసీ పక్షపాతిగా చెప్పుకొనే టిడిపి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా కుట్టు శిక్షణా తరగతులు నిర్వహించి కుట్టు మిషన్లు పంపిణీ చేస్తామని బీసీ ప్రజలకు నమ్మబలికి 245 కోట్ల భారీ స్కాం కు పాల్పడిందని వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి విమర్శించారు. బీసీలు అంటే బ్యాక్ బోన్ క్యాస్టుగా గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేర్కొని వారికి అన్ని రంగాల్లో సముచితస్థానం కల్పిస్తే నేటి చంద్రబాబు కూటమి ప్రభుత్వం బీసీల నడ్డి విరిచేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. దీనికి ఉదాహరణగా బీసీ కార్పొరేషన్ ద్వారా శిక్షణా తరగతులు పంపిణీ చేస్తామని పిలిచిన టెండర్లు అనుభవం లేని కంపెనీలకు కట్టబెట్టడం కంపెనీల నుండి భారీ మొత్తంలో లబ్ధి పొందే విధంగా ఏకపక్ష ధోరణిలో టెండర్లు కట్టబెట్టడం అని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన ఎస్ ఈ డి ఏ పి, ఏపీ ఐ టి సి ఓ, కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈయన బి డి యు జీకేవై సంస్థలకు ట్రైనింగ్ సెంటర్లు మానిటరింగ్ సిస్టం ఉన్నప్పటికీ ఆ ప్రభుత్వ సంస్థలను పాల్గొనకుండా రిజెక్టు చేయడం విడ్డూరంగా ఉందని ఆమె అన్నారు. జిఓఐ నిబంధనలకు విరుద్ధంగా సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా పాన్ ఇండియా కంపెనీతో పాటు మొత్తం 62 కంపెనీలను రిజెక్టు చేయడం ప్రభుత్వం పక్షపాత ధోరణిని సూచిస్తుందని ఆమె అన్నారు. ఈ స్కామ్ లో సంతకాలు చేసిన చేస్తున్న ప్రతి అధికారి ఏదో ఒక రోజు ఉద్యోగం పోవడమే కాకుండా జైలుకు వెళ్తారని హెచ్చరించారు. బీసీల పేరు చెప్పి బీసీలను మోసం చేసి రూ. 245 కోట్లు కొట్టేస్తున్న కాంట్రాక్టరు ఏదో ఒక రోజు జైలుకు వెళ్లడం ఖాయమని అన్నారు. ఈ స్కాంపై కేంద్ర దర్యాప్తు సంస్థలన్నింటికీ అర్హత ఉండి అనుభవం ఉండి తిరస్కరించబడ్డ కాంట్రాక్టర్లు కంపెనీలు ఫిర్యాదు చేయనున్నారని ఆమె అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మేయర్ భాగ్యలక్ష్మి , కార్పొరేటర్లు, జిల్లా మహిళా అధ్యక్షురాలు, మహిళా నాయకులు పాల్గొనడం జరిగినది.

## ముఖ్యమంత్రి చంద్రబాబుతో డిఫెన్స్, స్పేస్ సలహాదారుల సమావేశం..

● ఆంధ్రప్రదేశ్‌ను దేశీయ రక్షణ, అంతరిక్ష రంగాల్లో ముందడుగు వేయించేందుకు తొలి అడుగు.

**అమరావతి,మే 7 (వార్తాప్రభ) :** డిఫెన్స్ మరియు స్పేస్ రంగాల్లో అగ్రగామి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కీలక సమావేశం జరిగింది. ఈ రోజు రాష్ట్ర సచివాలయంలో, మాజీ డిఆర్డిఓ చైర్మన్, ప్రస్తుత రాష్ట్ర డిఫెన్స్, ఏరోస్పేస్ హబ్ సలహాదారు డా. జి. సతీష్ రెడ్డి ముఖ్యమంత్రిని కలవడం, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలపై ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా, రాబోయే డిఫెన్స్-ఏరోస్పేస్ పాలసీ రూపకల్పనలో తమ అనుభవాన్ని పంచుతూ, దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా అత్యుత్తమ విధానాన్ని రూపొందించా లని డా. సతీష్ రెడ్డి అనేక విలువైన సూచనలు చేశారు. రాష్ట్రంలోని కీలక ప్రాంతాల్లో డిఫెన్స్, ఏరోస్పేస్ హబ్‌లు ఏర్పాటయ్యే దిశగా చర్చలు సాగాయి. ప్రజెంటేషన్ అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డా. సతీష్ రెడ్డిని శాలువా కప్పి, సత్కరించి, రక్షణ రంగంలో ఆయన చేసిన విశేష సేవలకు గౌరవం తెలిపారు.

విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేసినేని శివనాథ్ మాట్లాడుతూ, "ఇది ఉద్యోగ అవకాశాల కల్పనకు, దేశ రక్షణ రంగ అభివృద్ధికి కీలక మలుపు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో శక్తివంతమైన రక్షణ రంగ పునాదులు వేసుకుంటోంది," అని అన్నారు.

## ఘనంగా కందుకూరి వారి వివాహ నిశ్చితార్థ వేడుక





**గుంటూరు,మే 7 (వార్తాప్రభ) :** సీనియర్ జర్నలిస్ట్, విశాలాంధ్ర పల్నాటి జిల్లా బ్యూరో చీఫ్ శ్రీ ఆచారి కందుకూరి మోహనరావు - శ్రీమతి రాజ్యలక్ష్మి దంపతుల ప్రథమ పుత్రిక , న్యాయవాది చి. ల. సౌ. పుష్ప రేణుక......నెల్లూరు వాస్తవ్యులు లేటు ఎన్. శ్రీనివాసాచారి - శ్రీమతి రాజేశ్వరి దంపతుల కుమారుడు సాఫ్టువేర్ ఇంజనీర్ చి.మధమోహన ల వివాహ నిశ్చితార్థ వేడుక గుంటూరు లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించారు.

## మాక్ డ్రిల్ నిర్వహించిన ఫైర్ సిబ్బంది

**అగ్ని ప్రమాదాలు,విపత్తులు జరిగినప్పుడు 101 కి కాల్ చేయండి**




**నందిగామ,మే 7 (వార్తాప్రభ) :** స్థానిక గాంధీ సెంటర్ నందు బుధవారం నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి కే బాలకృష్ణ ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బంది విపత్తుల సమయంలో తీసుకొనవలసిన జాగ్రతల గురించి మాక్ డ్రిల్ల్ నిర్వహించారు. ఈ మాక్ డ్రిల్ నందు ఫైర్ సిబ్బంది అగ్ని ప్రమాదాలు, వరదలు మరియు ఇతర విపత్తులు సంభవించినపుడు ప్రజలు ముందుగా తీసుకొనవలసిన జాగ్రతల గురించి తెలియజేసారు. అగ్ని ప్రమాద నివారణ పద్ధతులు- చర్యల గురించి తెలియజేసారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101 కి సమాచారం అందించాలని తెలియజేసారు. వరదల సమయంలో ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మరియు ప్రమాదం జరిగితే ముందుగా పాటించవలసిన చర్యల గురించి తెలియచేశారు. విపత్తుల సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఫైర్ ఆఫీసర్, తహసీల్దార్, మున్సిపల్ కమీషనర్ ఇవి రమణబాబు,ఎంపీడీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రం లో రుతు క్రమం, పరిశుభ్రత, లైంగిక విద్య పై బాలికలకు అవగాహన



**పెనుగంచిప్రోలు,మే 7 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని ముళ్లపాడు గ్రామ సచివాలయం పరిధిలో కిశోర వికాసం శిక్షణ కార్యక్రమం 2 వ సెక్షన్ లో భాగంగా మంగళవారం సీడీపీఓ మేడం లక్ష్మీ భార్గవి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రుతుక్రమం, పరిశుభ్రత మరియు లైంగిక విద్య పై కిషోరి బాలికలకు పూర్తి అవగాహన కల్పించారు. ఏ ఎన్ ఎం వెంకట రమణ వ్యక్తిగత పరిశుభ్రత గురించి మరియు సానిటరీ ప్యాట్స్ ఉపయోగించే విధానము, ఉపయోగించిన తర్వాత పాటించవలసిన నియమాల గురించి అవగాహన కల్పించారు. వివిధ రకాల కార్యక్రమాల ద్వారా పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. వాళ్లలో ఉన్న నైపుణ్యాలను పిల్లలు డ్రాయింగ్. డాన్స్. కోలాటం ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు జ్యోతి నిర్మల రాణి ధనలక్ష్మి మహిళా సంరక్షణ కార్యదర్శి నాగలక్ష్మి కిషోరి బాలికలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చైర్మన్‌గా పీ4 ఫౌండేషన్

● పాపులేషన్ మేనేజ్మెంట్‌పై త్వరలో ప్రత్యేక పాలసీ ● ప్లానింగ్, స్వర్ణాంధ్ర విజన్, జీఎస్డీపీపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష ● ప్రధాని మోదీ విదేశాంగ విధానం అద్భుతం అని వ్యాఖ్యానించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

సర్వే నిర్వహించి... వాటి ఆధారంగా పాలసీ తీసుకురానుంది.

**ఆపరేషన్ సిందూర్'కు అభినందనలు..** సమీక్షా సమావేశంలో ముందుగా 'ఆపరేషన్ సిందూర్'పై చర్చ జరిగింది. ఉగ్రస్థావరాలపై భారత సైన్యం జరిపిన దాడులపై సమావేశంలో ముఖ్యమంత్రి ప్రశంసించారు. పహల్గాం దాడికి ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్రం గట్టి సమాధానం ఇచ్చిందని సిఎం అన్నారు. భారత్ చర్యకు నేడు ప్రపంచ దేశాలు కూడా మద్దతుగా ఉన్నాయని సిఎం అన్నారు. మోదీ విదేశాంగ విధానం కారణంగానే ప్రపంచ దేశాల మద్దతు లభిస్తోందని చెప్పారు. ఉగ్రవాద శిబిరాలపై ఆపరేషన్ అమలు చేసిన విధానం అద్భుతంగా ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. దేశంలో ప్రతి ఒక్కరూ ప్రధాని మోదీకి, భద్రతా దళాల చర్యలకు మద్దతుగా ఉన్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188